



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 68 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ ఆదివారం 17 నవంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


## యూకే వైపు భారతీయుల చిన్నచూపు



### తెరపైకి కీలక సర్వే!

**వాషింగ్టన్ :** సాధారణంగా కాస్త ఆర్థిక స్థోమతతో పాటు ఆసక్తి ఉన్నవారిలో చాలా మంది ఉన్నత చదువులు, ఉజ్వల భవిష్యత్తు కోసమని విదేశాలకు వెళ్తోన్న సంగతి తెలిసిందే. ఈ విషయంలో భారతీయ విద్యార్థుల ఫస్ట్ టాప్ ఆప్షన్స్... యూఎస్, యూకే, కెనడా అని అంటుంటారు. అయితే... ఈ లెక్క మారుతుందని, యూకే వైపు భారత విద్యార్థులు చూపు తగ్గుతోందని అంటున్నారు. అవును... బ్రిటన్ యూనివర్సిటీల్లో విద్యను అభ్యసించే విషయంలో భారతీయ విద్యార్థులు మునుపటి ఆసక్తి చూపించడం లేదని.. చాలామంది పూర్తి విముఖత చూపుతున్నారని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయి. దీనికి మిగతా 2లో..

## రాహుల్, అమిత్ షాలపై ఫిర్యాదులు



### జవాబివ్వాలంటూ ఖర్గే, జేపీ నడ్డాకు ఈసీ

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ ఫ** మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రాజకీయ పార్టీ నేతలు ఒకరిపై ఒకరు తీవ్రమైన ఆరోపణలు, విమర్శలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారంటూ బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఇటీవల ఒకరిపై ఒకరు ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేశారు. ఈ క్రమంలో స్పందించిన ఎన్నికల సంఘం.. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖార్గేకు మిగతా 2లో..


## ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో భారీ ఎన్‌కౌంటర్

### ఐదుగురు మావోయిస్టులు మృతి, ఇద్దరు జవాన్లకు గాయాలు



**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. యాంటీ నక్సలైట్ ఆపరేషన్‌లో భాగంగా గాలింపు చేపడుతున్న భద్రతా బలగాలకు శనివారం ఉదయం 8 గంటలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. వెంటనే వారు జవాన్లపై కాల్పులకు తెగబడ్డారు. దీంతో భద్రతా బలగాలు కూడా మావోయిస్టులపై ఎదురు కాల్పులు జరిపాయి. ఈ ఎదురు కాల్పుల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. మరోవైపు, ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ఈ ఘటన నారాయణపూర్‌లోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో చోట చేసుకుంది. ఘటనాస్థలి నుంచి మవోయిస్టుల మృతదేహాలు, భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. గాయపడిన సైనికులను రాయ్‌పుర్‌లోని ఆస్పత్రికి తరలించారు. వారి పరిస్థితి నిలకడగా ఉందని అధికారులు తెలిపారు. జవాన్లకు మెరుగైన చికిత్స అందించడం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు బస్తర్ రేంజ్ ఐజీ పీ సుందర్‌రాజ్‌వెల్లడించారు. కాగా, బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్‌ఎఫ్), డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్(డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్‌ఫోర్స్(ఎస్‌టీఎఫ్) సంయుక్తంగా చేపట్టిన ఈ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. భద్రతా దళాలు మిగతా 2లో..

# నరేంద్ర మోదీనే మా లీడర్



### వచ్చే ఎన్నికలు, కూటమి ఫ్యూచర్‌పై తేల్చేసిన చంద్రబాబు..!!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేసారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా చంద్రబాబు హిందూస్తాన్ టైమ్స్ లీడర్‌షిప్ సదస్సులో పాల్గొన్నారు. కేంద్రం, ఏపీలో ఎన్డీఏ కూటమి నాయకత్వంలో సాగుతున్న పాలన గురించి వివరించారు. సంకీర్ణ ప్రభుత్వంలో ఎలా ఉండాలో తన అభిప్రాయాలను స్పష్టం చేసారు. ప్రధాని మోదీ నాయకత్వం.. ఆయన నిర్ణయాల పైన చంద్రబాబు తన అభిప్రాయాలను వెల్లడించారు. మోదీనే మా లీడర్ సీఎం చంద్రబాబు బీజేపీ నాయకత్వం గురించి కీలక వ్యాఖ్యలు చేసారు. నాడు వాజ్ పేయ్ బీజేపీకి పునాదులు వేస్తే.. నేడు మోదీ ఆ పార్టీని బలోపేతం చేసారని చెప్పుకొచ్చారు. మోదీ నాయకత్వంలో దేశం ఆర్థికంగా సుస్థిరత సాధించిందని చెప్పారు. ప్రపంచంలోనే భారత్ మడో స్థానంకు చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. నరేంద్ర మోడి తమ లీడర్ అని చంద్రబాబు స్పష్టం చేసారు. ఆయన ఆధ్వర్యంలో ముందుకు వెళ్తామని చెప్పారు. హర్యానా సీఎం ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ప్రధాని ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి సీఎంల సమావేశం మిగతా 2లో..

## సజ్జల అంటే జగన్‌కి అంత నమ్మకమా?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
వైసీపీ చీఫ్ మాజీ సీఎం జగన్ నమ్మకం చూరగొన్నారు అంటే వారు గ్రేట్ అనే అనాలి. జగన్ అన్ని కోణాల నుంచి పరిశీలించిన మీదటనే వారి మీద పూర్తి నమ్మికను చూపిస్తారు. అలా జగన్ నమ్మకాన్ని వైసీపీలో కొండంత పొందిన వారుగా సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డిని అంతా చూస్తున్నారు. వైసీపీ అయిదేళ్ల పాలనలో సజ్జల అంతా తానై కనిపించారు అని అంటారు. ఆయనను ప్రత్యర్థి పార్టీలు నాడు సకల శాఖల మంత్రి అని కూడా వ్యంగ్యంగా పిలుస్తూ ఉండేవి. సజ్జల పార్టీలోనూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ముఖ్య పాత్రను పోషించారు. ఒక విధంగా వైసీపీ ప్రభుత్వంలో అత్యంత శక్తిమంతుడిగా సజ్జల కనిపించారు అటువంటి సజ్జలకు మరోసారి అధినాయకుడు జగన్ కీలకమైన స్థానాన్ని పార్టీలో ఇచ్చారు. వైసీపీ రాష్ట్ర స్థాయి కో అర్డినేటర్ పదవిని సజ్జలకు ఇచ్చారు. దీంతో ఈ అంశం ఇపుడు వైరల్ అవుతోంది. సజ్జకు ఇంతటి ప్రధాన హోదాని పార్టీలో ఇవ్వడం పట్ల కూడా వైసీపీలో భిన్న వాదనలు వినిపిస్తున్నాయని అంటున్నారు. ఎందుకంటే సజ్జల వల్లనే పార్టీ ఓటమి పాలు అయిందని మిగతా 2లో..

## రీల్స్‌లో ట్రోల్స్!

### షర్మిలక్క కొత్త డైలాగ్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
సెలబ్రెటీ, లెజెండ్ అనే ట్యాగ్ లైన్స్ వచ్చిన తర్వాత పబ్లిక్ మీటింగ్స్ లోనూ, మీడియా మైకుల ముందు మాట్లాడేటప్పుడు ఒకటికి రెండు సార్లు ఆచి తూచి మాట్లాడాలని అంటారు. అలా కానిపక్షంలో గతంలో సంగతి కాసేపు పక్కనపెడితే.. ఇప్పుడైతే నెట్టింట ఆడేసు మిగతా 2లో..

## ఆత్మ పరిశీలనలో వైఎస్ జగన్

### అవకాశం ఇస్తోన్న బంధువులు, స్నేహితులు!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
అధికారంలో ఉన్నప్పుడు అన్నీ బాగున్నట్లే కనిపిస్తాయి! అయినవాళ్లూ, కానివాళ్లూ కూడా అవిరామంగా ప్రేమాభిమానులు కురిపిస్తుంటారు! మనం వేసింది జోక్ కాకపోయినా మిగతా 2లో..

## ‘ఆంధీ కళ్యాణ్’



### మరాఠాలో పవన్ స్పీచ్ వీడియో వైరల్!

**ముంబై :** గతంలో ఇంగ్లిష్, హిందీ తోపాటు కన్నడ, తమిళ భాషల్లో మాట్లాడిన జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తాజాగా ఆయన అభిమానులకు, కార్యకర్తలకు బిగ్ సర్ ప్రైజ్ ఇచ్చారు. ఇందులో భాగంగా... మహారాష్ట్ర వేదికగా మరాఠాలో తనదైన శైలిలో మాట్లాడారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. అవును... ప్రస్తుతం మహారాష్ట్రలో ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. పార్టీలన్నీ ప్రచారాలతో హోరెత్తించేస్తున్నాయి. ఈ సమయంలో ఎన్డీయే అభ్యర్థుల తరుపున ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఏపీ హెల్త్ మినిస్టర్ సత్యకుమార్ శనివారం మహారాష్ట్ర చేరుకున్నారు. ఈ సందర్భంగా డెగ్లూర్ లో జరిగిన ఎన్నికల సభలో పాల్గొన్న పవన్ కళ్యాణ్.. మరాఠీలో ప్రసగించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. ఇది కచ్చితంగా బిగ్ సర్ ప్రైజ్ అని అంటున్నారు మిగతా 2లో..

## సీఎం చంద్రబాబు ఇంట తీవ్ర విషాదం

### సోదరుడు రామ్మూర్తి నాయుడు కన్నుమూత!



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు కన్ను మూశారు. నేడు అనారోగ్యంతో హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన తుది శ్వాస విడిచారు. ఈ క్రమంలోనే రామ్మూర్తి నాయుడు మరణ వార్త నారావారి కుటుంబాన్ని కలచివేసింది.

**సీఎం చంద్రబాబు సోదరుడు రామ్మూర్తి నాయుడు మృతి :** గత కొంతకాలంగా హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందిన చంద్రబాబు నాయుడు సోదరుడు రామ్మూర్తి నాయుడు నేడు పరిస్థితి మిగతా 2లో..

# ఎడిటర్ వాయిస్

## ధరలు పైపైకి

రిటైల్ ద్రవ్యోల్బణం అక్టోబర్‌లో 6.21 శాతం పెరిగి 14 నెలల గరిష్టానికి చేరుకుందన్న వార్త సామాన్యుల గుండె గుభేలుమనిపిస్తోంది. సెప్టెంబర్‌లో 5.49గా ఉన్నదల్లా నెల రోజుల్లో మరింత పెరగడం ఆందోళనకరం. సోమవారంనాడు కేంద్ర ప్రభుత్వ గణాంక శాఖ వెల్లడించిన వివరాలు, ఈ రెండు వారాలుగా 'బేర్'మంటున్న స్టాక్ మార్కెట్లు, దిగజారుతున్న రూపాయి విలువ వంటి అంశాలు భారత ఆర్థిక వ్యవస్థ ఎంతటి గందరగోళ పరిస్థితికి చేరువవుతుందో తేటతెల్లం చేస్తున్నాయి. ముఖ్యంగా ధరల పెరుగుదల తీవ్రమైన అంశంగా ఉంది. కేంద్ర ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారమే కూరగాయల ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో 36 శాతం కాగా అక్టోబర్‌లో 42 శాతానికి ఎగబాకింది. వంట నూనెల ధరలు గడచిన రెండేళ్లలో ఎన్నడూ లేనంతగా 9.5 శాతం పెరిగాయి. గత రెండు నెలల్లోనే పామాయిల్ లీటర్ రూ.40, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.45 పెరిగాయి. కేంద్ర ప్రభుత్వం సుంకాన్ని పెంచి ఆజ్యం పోసింది. ఆహార ద్రవ్యోల్బణం పెరగడానికీ ప్రభుత్వ విధానానికీ వున్న లంకెను వివరించడానికి ఇంతకన్నా ఏం కావాలి? మొత్తంగా ఆహార ద్రవ్యోల్బణం ఇలాగే కొనసాగుతూపోతే సామాన్యులను ఆహార భద్రతకు దూరం చేస్తుంది. పిల్లలు, బాలింతల్లో పౌష్టికాహార లోపం మరింతగా విజృంభిస్తుంది. కాబట్టి భవిష్యత్తరాలను కూడా ప్రభావితం చేసే ప్రమాదం ముంచుకొస్తోంది. తస్మాత్ జాగ్రత్త! దలాల్ స్ట్రీట్‌పై మరోమారు బేర్ పంజా విసిరింది. మదుపర్లు ఒక్క పూటలోనే రూ.5 లక్షల కోట్లకు పైగా నష్టపోయిన దుస్థితి. ఇదేదో ఒక్క రోజుకో ఒక్క వారానికో పరిమితమైన పరిస్థితి కాదు. గడచిన రెండు వారాల్లో దాదాపు ప్రతి సెషన్‌లోనూ స్టాక్ మార్కెట్లు ఒత్తిడికి గురవుతున్నాయి. గడిచిన ఏడు సెషన్లలో ఏకంగా రూ.25 లక్షల కోట్లకుపైగా మదుపర్ల సంపద ఆవిరయ్యింది. ద్రవ్యోల్బణ భయాల నేపథ్యంలో మదుపర్లు ముందస్తు అప్రమత్తతతో అమ్మకాలను వేగవంతం చేస్తున్నారు. గత సోమవారం ఒక్క సెషన్‌లో విదేశీ సంస్థాగత మదుపర్లు రూ.2,306 కోట్ల విలువ చేసే పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారంటే ధోరణి ఎలావుందో విదితమవుతోంది. గత అక్టోబర్ నెలలో ఏకంగా రూ.1.14 లక్షల కోట్ల నిధులను వెనక్కి తీసుకోగా ఈ నవంబర్ నెలలో ఇప్పటి వరకు రూ.25 వేల కోట్లు పైగా తరలించుకుపోయారు. ఈ పరిణామం భారత మార్కెట్లు వరుసగా పతనం కావడానికి దారితీస్తోంది. ఈ నేపథ్యంలోనే రిజర్వ్ బ్యాంకు నిల్వల నుండి 2,600 కోట్ల డాలర్లు (సుమారు రూ. 2 లక్షల 20 వేల కోట్ల విలువ) విదేశీ మారక ద్రవ్యాన్ని వెచ్చించింది. ఇలా కరగదీస్తుండడంతో భారత విదేశీమారక ద్రవ్య నిల్వలు నెలనెలా తరిగిపోతున్నాయి. ఆర్‌బిఐ జోక్యం చేసుకుంటున్నప్పటికీ అంతర్జాతీయ విపణిలో రూపాయి విలువ పతనమవుతూనే ఉంది. దానికి ఫుల్‌స్టాప్ పడడంలేదు. ఇదే సమయంలో భారత ఎగుమతులు స్వల్పంగా పెరిగినప్పటికీ దిగుమతులు ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్నాయి. ఆ దెబ్బతో అటు వాణిజ్య లోటు పెరగడం, మరోవైపున విదేశీమారక ద్రవ్య నిల్వలు తరగడం ఆర్థిక వ్యవస్థను మరింతగా ఒత్తిడికి గురి చేస్తున్న పరిణామాలు. మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల అనంతరం ఆర్‌బిఐ జోక్యం ఎలా వుంటుందో, ద్రవ్య సమీక్షలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో తెలియదు. అంతర్జాతీయ విపణిలో పరిణామాల ప్రభావమూ పరిగణనలోకి తీసుకోవాలి. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలవల్లనే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందన్నది నిర్వివాదాంశం. ఇప్పటికైనా సర్కారు తెలివి తెచ్చుకొని ఈ దేశ ప్రజల కొనుగోలు శక్తిని పెంచడానికి, దేశీయ మార్కెట్ల వృద్ధికీ అవసరమైన విధానాలను అనుసరించాలి. దిగుమతుల పైన, విదేశీ మదుపరులపైన



అతిగా ఆధారపడే విధానాలు విడనాడాలి. అయితే, కార్పొరేట్ మతతత్వ కూటమి ప్రభుత్వం తనంతట తానుగా అలాంటి విధానపరమైన మార్పునకు పూనుకోదు. అందుకోసం విశాల ఐక్య ప్రజా ఉద్యమాలు పెరగాల్సిందే!

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## యూకే వైపు భారతీయుల చిన్నచూపు

యూకే ఆర్థిక సంక్షోభం, అక్కడి విద్యాసంస్థలు బడ్జెట్ తో సతమతమవుతుండటం వంటివి కీలక కారణాలు అని అంటున్నారు. దీంతో... అక్కడి యూనివర్సిటీల్లో దరఖాస్తు చేసుకునే విషయంలో అనాసక్తిగా ఉంటున్నారని.. గతంతో పోలిస్తే వీరి సంఖ్య సుమారు 20.4 శాతం తగ్గినట్లు చెబుతున్నారు. ఈ మేరకు "ఆఫీస్ ఫర్ స్టూడెంట్స్" అనే సంస్థ తాజాగా విడుదల చేసిన సర్వేలో వెల్లడించింది. ఇదే సమయంలో పలు కీలక విషయాలు వెల్లడించింది! ఈ స్థాయిలో భారతీయ విద్యార్థులు యూకే వైపు విముఖత వ్యక్తం చేయడానికి మరికొన్ని కారణాలు ఉన్నాయని సర్వే వెల్లడించింది. ఇందులో భాగంగా... పరిమిత ఉద్యోగ అవకాశాలు, భద్రతాపరమైన ఆందోళనలు, వీసా నిబంధనలు కఠినతరం చేయడం, ఇమ్మిగ్రేషన్ వ్యతిరేక అల్లర్లు వంటివి కూడా ప్రధాన కారణాలు అని వెల్లడించింది! ఇదే సమయంలో ప్రధానంగా.. విద్యాభ్యాసం పూర్తయ్యేంతవరకూ విద్యార్థులు స్టూడెంట్ నుంచి ఉద్యోగ వీసాకు మారలేకపోవడం వల్ల బ్రిటన్ లో చదువుకుంటున్న లక్షలాది మంది విద్యార్థుల్లో అనేకమంది ఆర్థిక అవసరల కోసం పార్ట్ టైం జాబ్ చేసుకునే అవకాశం లేకుండా పోతుందని, ఇది ప్రధాన సమస్యగా మారిందని చెబుతున్నారు. ఈ సర్వే ఫలితాలు, నివేదికలపై ఇండియన్ స్టూడెంట్స్ అండ్ అలుమ్ని యూనియన్ (ఎన్.ఐ.ఎస్.ఏ.యూ) నేషనల్ ఛైర్మన్ సనమ్ అరోరా స్పందిస్తూ... డిపెండెంట్లపై కన్జర్వేటివ్ నిషేధం, పోస్ట్ స్టడీ వర్క్ వీసాపై గందరగోళం, ఉద్యోగాలు అస్పష్టంగా ఉండటం వంటి పలు కారణాల వల్ల ఈ తగ్గుదల కనిపిస్తోందని అన్నారు! ఇదే సమయంలో... విదేశీ విద్యార్థులు వారిపై ఆధారపడి ఉన్న జీవిత భాగస్వాములను తమతో తీసుకురావడానికి డిపెండెంట్ వీసా నిబంధనలను కఠినతరం చేయడం కూడా విద్యార్థుల సంఖ్యలో తగ్గుదలకు కారణంగా పేర్కొంటున్నారు. ఈ డిపెండెంట్ వీసా నిబంధనలు సరళతరం చేస్తే తప్ప ఈ సమస్యకు పరిష్కారం లభించదని అంటున్నారు!

## రాహుల్, అమిత్ షాలపై ఫిర్యాదులు

వేర్వేరుగా లేఖలు పంపింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన ప్రసంగంలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారంటూ ఈసీకి బీజేపీ నేతలు ఇటీవల ఫిర్యాదు చేశారు. మరోవైపు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఎన్నికల కోడ్ ఉల్లంఘించారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఇరు పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన ఎన్నికల సంఘం స్పందించింది. " పిన్నెల్లి ఈవీఎం ధ్వంసం ఘటన వీడియో ఒక్కటే లీకైందా? ఈసీకి సజ్జల సూటిప్రశ్నలు!!" నవంబర్ 18వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంట వరకు అధికారిక వివరణ ఇవ్వాలని ఇరు పార్టీల అధ్యక్షులు జేపీ నడ్డా, మల్లిఖార్జున ఖార్గేలకు ఎన్నికల సంఘం ఆదేశించింది. సంబంధిత ఫిర్యాదులను కూడా రెండు పార్టీలకు పంపింది. ఇటీవల లోక్‌సభ ఎన్నికల సందర్భంగా స్టార్ క్యాంపెయినర్లకు చేసిన సూచనలను ఈసీ ప్రస్తావించింది. జాతీయ పార్టీల స్టార్ క్యాంపెయినర్లు ఇతరులకు ఆదర్శంగా నడుచుకోవాలని, సమాజంలో సున్నితమైన కూర్పును పాడుచేయొద్దని లోక్‌సభ ఎన్నికల సమయంలో ఈసీ సూచించింద. తమ మాటలు, ప్రస్తావనల్లో సంయమనం ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రధానంగా అగ్రనేతలపై ఉందని స్పష్టం చేసింది. ఇదే విషయాన్ని ఎన్నికల సంఘం తాజాగా మరోసారి ప్రధాన పార్టీలకు గుర్తు చేసింది. కాగా, జార?ండ్ రాష్ట్రంలో ఇప్పటికే తొలి దశ ఎన్నికలు ముగిసిన విషయం తెలిసిందే. నవంబర్ 20న జార?ండ్ రాష్ట్రంలో రెండో దశ తోపాటు మహారాష్ట్ర అసెంబ్లీ మొత్తం స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నేతలు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఒకరిపై ఒకరు తీవ్రమైన విమర్శలు, ఆరోపణలు చేసుకుంటూ రాజకీయ వేడిని పుట్టిస్తున్నారు. ఇక, నవంబర్ 23న ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెలువడనున్నాయి.

## భారీ ఎన్‌కౌంటర్

మావోయిస్టుల మధ్య ఇంకా కాల్పులు కొనసాగుతున్నాయి. అబూజ్మడ్.. గోవా రాష్ట్రం కంటే విస్తారమైన అన్-సర్వేడ్ భూమి. ఇది ఎక్కువగా నారాయణపూర్ జిల్లాలో ఉంది. దాని చిన్న భాగాలు బీజాపూర్, దంతేవాడ, కంకేర్ జిల్లాలతోపాటు మహారాష్ట్రలో విస్తరించి ఉన్నాయి . గతేడాది వరకు దట్టమైన ఈ అటవీప్రాంతం, ప్రభుత్వాధికారులు లేకపోవటం వల్ల ఈ ప్రాంతం మావోయిస్టులకు స్వర్గధామంగా ఉండేది. అయితే, ఈ సంవత్సరం, ప్రభుత్వం చేపట్టిన 'మాద్ బచావో' (సేవ్ మాద్) ప్రచారంలో భాగంగా, అబుజ్మద్, దాని పరిసర ప్రాంతాల్లో భద్రతా దళాలు జరిపిన ఎన్‌కౌంటర్లలో 100 మందికి పైగా మావోయిస్టులు మృతి చెందారు. కాగా, శనివారం నాటి ఎన్‌కౌంటర్‌తో.. బస్తర్ ప్రాంతంలో మరణించిన మొత్తం మావోయిస్టుల సంఖ్య ఈ సంవత్సరం 197కి పెరిగింది. 2000లో ఛత్తీస్‌గఢ్ ఏర్పడినప్పటి నుంచి ఒక సంవత్సరంలో ఇదే అత్యధికం. ఈ ఏడాది ఇక్కడ మావోయిస్టుల చేతిలో 17 మంది భద్రతా సిబ్బంది మరణించగా, 60 మంది పౌరులు మరణించారు.

## అంత నమ్మకమా?

ఎన్నికల తరువాత జరిగిన విశ్లేషణలు చర్చలలో వచ్చినట్లుగా చెబుతారు. ఆయన జగన్ కి క్యాడర్ కి లీడర్ కి మధ్య గ్యాప్ ఉండేలా చేసారని కూడా విమర్శలు వచ్చాయి. అయితే సజ్జల పనితీరు జగన్ కి నచ్చడంతో పాటు ఆయన అత్యంత విశ్వాసపాత్రుడిగా నమ్మి మాత్రమే పట్టం కట్టారని మరో వాదన కూడా ఉంది. పార్టీ కష్టకాలంలో ఉన్న వేళ ఆయన వెన్నంటి ఉన్నారని అందుకే ఆయనకు ఈ కీలక హోదా దక్కిందని అంటున్నారు. వైసీపీ ఉమ్మడి జిల్లాలలను రీజియన్లుగా విడదీసి రీజనల్ కో ఆర్డినేటర్లను నియమించింది. అలా మాజీ మంత్రులు బొత్స సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పార్టీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డి, అయోధ్య రామిరెడ్డి, విజయసాయిరెడ్డిలకు అవకాశం ఇచ్చారు ఇపుడు మొత్తం స్టేట్ కో ఆర్డినేటర్ గా సజ్జలకు పెద్ద పదవినే ఇచ్చారు అని అంటున్నారు. అంటే రీజనల్ కో ఆర్డినేటర్లతో జిల్లా ఇంచార్జిలతో నియోజకవర్గం ఇంచార్జిలతో కూడా సజ్జల కో ఆర్డినేట్ చేసుకుంటూ ముందుకు సాగాల్సి ఉంటుందన్న మాట. ఒక విధంగా చెప్పాలీ జగన్ తరువాత అంతటి స్థాయి కలిగిన పదవిని సజ్జలకు ఇచ్చారని అంటున్నారు. వైసీపీలో చూస్తే స్టేట్ రీజనల్ కో ఆర్డినేటర్ పదవి గతంలో లేదు. కానీ ఇపుడు దానిని క్రియేట్ చేసి మరీ సజ్జలకు ఇచ్చారని అంటున్నారు. అందువల్ల సజ్జల మొత్తం పార్టీనే నడిపించే స్థాయిలో ఉన్నారని అంటున్నారు. పార్టీలో సజ్జల మీద భిన్న అభిప్రాయాలు ఉన్నా ఆయన విషయంలో జగన్ నమ్మకంతోనే ఇంతటి బాధ్యతలు అప్పగించారు అని అంటున్నారు భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకుని మరీ ఈ పదవిని ఆయనకు ఇచ్చారని అంటున్నారు. జమిలి ఎన్నికలు వస్తాయన్న ఊహాగానాల నేపథ్యంలో సజ్జలకు ఈ పదవికి ఇవ్వడం ద్వారా జగన్ పార్టీని యాక్టివ్ చేయాలని చూస్తున్నారు అని అంటున్నారు. ఇక చాలా కీలక అసెంబ్లీ నియోజకవర్గాలకు కూడా ఇంచార్జిలను నియమించారు. రానున్న రోజులలో మొత్తం 175 అసెంబ్లీ సీట్లకు ఇంచార్జిలను నియమించడం ద్వారా పటిష్టం చేసుకుంటూ ముందుకు సాగాలని జగన్ ఆలోచనగా ఉందని చెబుతున్నారు. ఏది ఏమైనా జగన్ సజ్జలకు మళ్లీ అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వడం పట్ల చర్చ అయితే సాగుతోంది.

## నరేంద్ర మోదీనే మా లీడర్

జరిగిందిలో 2029 ఎన్నికలకు ఏ విధంగా సమాయత్తం అవ్వాలనే విషయంపై మోడి అందరి అభిప్రాయాలు తీసుకున్నారని వెల్లడించారు. కూటమి కొనసాగుతుంది ఏపీలో కూడా 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం అవుతున్నామని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తి వచ్చిందని వివరించారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా పవన్ కళ్యాణ్ మూడు పార్టీలను కలిపారన్నారు. దాని ఫలితమే కూటమి ప్రభుత్వం ఏర్పాటు అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఫలితాలు ఏకపక్షంగా ఉంటాయని ముందుగానే అంచనా వేసామని చంద్రబాబు పేర్కొన్నారు. కూటమిలో ఎటువంటి సమస్యలు లేవు, అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతామని..అదే విధంగా తమ కూటమి దీర్ఘకాలం కొనసాగుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్ టెక్నాలజీలను ఉపయోగించి అన్ని రంగాల్లో పరిష్కారాలు వెతకొచ్చని పేర్కొన్నారు. జానాభా నిర్వహణపై చైనా, జపాన్ సహా అనేక ప్రపంచ దేశాల్లో వయోధికులు ఎక్కువైపోయారని చంద్రబాబు వివరించారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో ఈ సమస్య ప్రారంభమైందని చెప్పారు. ఫెర్టిలిటీ రేటు తగ్గిపోతోందన్నారు. భారతదేశంలో 145 కోట్ల జనాభా ఉంది. పాపులేషన్ మేనేజ్మెంట్ చేస్తే ప్రపంచంలో మనల్ని కొట్టేవారే ఉండరని వివరించారు. ఉపాధి, ఉద్యోగ కల్పన జరగాలని... మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్యాల అభివృద్ధి జరగాలని అభిప్రాయపడ్డారు. అలాగే సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయని.. వ్యక్తిత్వ హననం జరుగుతోందని మండిపడ్డారు.

వైసీపీ వాళ్లు రెడీ... చంద్రబాబుదే ఇక ఆలస్యం...!

ఏపీ సీఎం చంద్రబాబు దూకుడు పెరిగిన విషయం తెలిసిందే. ముఖ్యంగా సోషల్ మీడియాను టార్గెట్ చేసుకున్నారు. చాలా మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు.. సానుభూతి పరులు కూడా.. సోషల్ మీడి యాను అడ్డు పెట్టుకుని చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బాలయ్య సహా ఇతర నేతలపైనా, వారి కుటుంబ సభ్యులపైనా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. వీరిని ఇప్పుడు పోలీసులు అరెస్టు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే.. ఈ క్రమంలో అసలు నేరస్తులు వేరే ఉన్నారన్నది రాజకీయంగా జరుగుతున్న చర్చ. అంతేకా దు.. అప్పటి వైసీపీ మంత్రులు కొందరు ఉన్నారన్నది కూడా టీడీపీ నాయకులు బహిరంగంగా విమర్శ లు చేస్తున్నారు. అయితే.. పక్కా ఆధారాల కోసం పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఆధారాలు లేకుండా తూతూ మంత్రంగా కేసులు పెడితే.. రేపు వారు న్యాయపోరాటం చేసితప్పించుకునే అవకాశం ఉంటుంద న్నది చంద్రబాబు కూడా చేస్తున్న ఆలోచన. ఈ నేపథ్యంలోనే ఇలాంటి వారిపై పక్కా ఆధారాలతోనే చర్యలకు రెడీ అవుతున్నారు. ఇదిలావుంటే.. అసలు వైసీపీ కి చెందిన కొందరు మాజీ మంత్రులు ఇప్పటికిప్పుడు చంద్రబాబు ప్రభుత్వం తమను అరెస్టు చేసినా రెడీ అంటూ కామెంట్లు చేస్తున్నారు. విశాఖ జిల్లా అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, గుంటూరు జిల్లా సత్తెన పల్లి మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి అంబటి రాంబాబు వంటివారు బహిరంగ ప్రకటనలే చేస్తున్నారు. అంటే.. అరెస్టు అయ్యేందుకు వారు మానసికంగా రెడీ అయ్యారు. ఇక, చంద్రబాబు నిర్ణయం, పోలీసుల నిర్ణయమే తరువాయి అన్నట్టుగా ఉన్నారు. అయినప్పటికీ.. సర్కారు మాత్రం వారి జోలికి ఇప్పట్లో వెళ్లేందుకు సిద్ధంగా లేదు. దీనికి కారణం వారు ఈ అరెస్టులను అడ్డు పెట్టుకుని సింపతీ రాజకీయాలు చేసే అవకాశం ఉందని చంద్రబాబు భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మరికొన్ని రోజులు వెయిట్ చేసి.. పక్కా ఆధారాలు సాధించాక చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అప్పటి వరకు వీరు ఎంత తొందరపడినా అరెస్టు చేయకపోవచ్చని తెలుస్తోంది.

## రీల్స్‌లో ట్రోల్స్!

కుంటారు ట్రోలర్స్ అండ్ మీమర్స్! ఈ క్రమలో ఎన్నో ఉదాహరణలు అటు సినిమా రంగానికి చెందినవారి నుంచీ, ఇటు రాజకీయ రంగానికి చెందిన వారి నుంచీ ఉన్న సంగతి తెలిసిందే. ఇక కొంతమంది విషయంలో అయితే.. వాళ్లు మైకుల ముందుకు ఎప్పుడు వస్తారా? అని పలువురు ఎదురు చూస్తుంటారు. వాళ్లు వస్తే కచ్చితంగా బోలెడంత ముడిసరుకు దొరుకుతుందని మీమర్స్ తాపత్రయం. ఆ సంగతి అలా ఉంటే... వైఎస్ షర్మిళ తెలంగాణలో సొంతంగా పార్టీ పెట్టినప్పటి నుంచీ బలంగా మీమర్స్ కి కొన్ని సందర్భాల్లో దొరికేస్తున్నారనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ప్రధానంగా... 'ఆడపిల్ల', 'పాదయాత్ర' వంటి పదాలకు ఆమె తనదైన శైలిలో చెప్పిన అర్థాలు నెట్టింట హల్ చల్ చేశాయి. ఈ సమయంలో మరోసారి షర్మిల డైలాగ్ వైరల్ గా మారింది. అవును... "ఆడపిల్ల పుట్టగానే ఆడ పిల్ల అని అంటారు.. అంటే ఈడ పిల్ల కాదు, ఆడ పిల్ల అని అంటారు. ఇప్పుడు మీ ఆవిడ అని ఎందుకంటున్నారో తెలుసా?.. మీ ఆవిడ కాబట్టి!" అంటూ గతంలో ఆమె తెలంగాణలో పార్టీ పెట్టినప్పుడు లోకల్, నాన్ లోకల్ ఇష్యూ సందర్భంగా షర్మిల చేసిన వ్యాఖ్యల ఏ స్థాయిలో వైరల్ అయ్యాయనేదీ తెలిసిన సంగతే! ఇదే సమయంలో... తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు 2023 – ఫిబ్రవరి నెలలో... "రేవంత్ రెడ్డి కూడా పాదయాత్ర చేస్తున్నారు.. దాన్ని పాదయాత్ర అంటారా.. అది స్పెల్లింగ్ మిస్టేక్.. పాదయాత్ర అంటే పాదాలపై నడిచే యాత్ర.. ఆ దిక్కుమాలిన యాత్రను పాదయాత్ర అని చెప్పి పాదయాత్రను అవమానించకండి" అంటూ షర్మిల చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. ఈ క్రమంలో తాజాగా మరోసారి షర్మిల నోటి నుంచి జాలువారిన ఓ డైలాగ్ ఇప్పుడు నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఇందులో భాగంగా... "ఐయామ్ ష్యూర్ ఎవ్రిబడీ హేజ్ కామన్ సెన్స్.. కామన్ సెన్స్ ఈజ్ కామన్ ఫర్ ఎ రీజన్.. బికాజ్ ఇట్ ఈజ్ కామన్" అంటూ ఆమె చెప్పిన డైలాగ్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది! ఈ విధంగా కామన్ సెన్స్ అని ఎందుకంటారంటే అది అందరికీ కామన్ కాబట్టి అంటూ షర్మిల చేసిన వ్యాఖ్యలపై ఇప్పుడు నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఈ సందర్భంగా... "అసలేం చెప్పారా..?" అని ఒకరంటే.. "అసలు ఏమి చెప్పారా?" అని మరొకరు కామెంట్ చేస్తున్నారు. "ఇలాంటివి అక్క వద్ద ఎన్నో ఉన్నాయి.. దీనికే ఇలా అయిపోతే ఎలా?" అని ఇంకొకరు స్పందించారు.

## ఆత్మ పరిశీలనలో వైఎస్ జగన్

నవ్వుతారు.. మనకు దోమకుట్టినా కన్నీళ్లు పెట్టేస్తుంటారు! మరి అధికారం పోతే...? ఇవన్నీ ఒక్కసారిగా మారిపోతాయి అని అంటారు! ఇది అత్యంత సహజం! అయితే... ఇది పీక్స్ కి చేరితే.. అది జగన్ పరిస్థితి అని చెబుతున్నారు! అవును... అధికారం ఉన్నప్పుడు అంతా ఉంటారు.. అధికారం దూరం అవ్వగానే చాలా మంది జారుకుంటుంటారు! ఈ సమయంలో మనవాళ్లు ఎవరో, పరాయివారు ఎవరో, అయినవారేవరో, అవకాశవాదులు మరెవరో తెలుసుకునే అవకాశం లభిస్తుంది.. కాదనేది లేదు! అయితే... వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ విషయంలో మాత్రం ఇది రక్తసంబంధీకులు, బంధువులు, స్నేహితుల వరకూ వెళ్లిపోయింది! గత కొన్ని రోజులుగా జగన్ కు రక్తసంబంధీకులు దూరమైపోతున్నారని అంటున్నారు.. సమీప బంధువులు పక్కపార్టీలోకి వెళ్లిపోయారని చెబుతున్నారు.. ఫ్యామిలీ ఫ్రెండ్స్ కూడా దూరమైపోతున్నారని అంటున్నారు.. ఈ క్రమంలో ఇటీవల తన స్నేహితుడు, చిన్ననాటి క్లాస్ మెట్ కూడా జగన్ కు బై బై చెప్పి పసుపు కండువా కప్పేసుకున్నారు. ఇలా ఒకరి తర్వాత ఒకరు జగన్ ను వీడి వెళ్తున్నారు. ఇందులో భాగంగానే కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే పెండ్యాల కృష్ణబాబు అల్లుడు, జగన్ చిన్ననాటి స్నేహితుడు, క్లాస్ మెట్ అయిన రాజీవ్ కృష్ణ పార్టీని వదిలి వెళ్లిపోయారు! గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ సలహాదారుగా, అధికార ప్రతినిధిగా వ్యవహరించిన రాజీవ్ కృష్ణ... లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరిపోయారు. దీంతో... ఈ జంపింగుల వ్యవహారంపై మరోసారి చర్చ మొదలైంది. తల్లి ప్రత్యక్షంగా దగ్గరగా లేరని అంటున్నారు.. చెల్లి ప్రధాన ప్రత్యర్థిగా మారారని చెబుతున్నారు.. అయినవాళ్లు కూడా పార్టీని వీడి వెళ్లిపోతున్నారు.. వైఎస్సార్ స్నేహితులు, సహచరులు, సన్నిహితులు వంటి వారు జగన్ దరిదాపుల్లో కూడా లేరని అంటున్నారు! ఇలా బంధువులు, స్నేహితులు, రక్త సంబంధీకులు, కుటుంబ సభ్యులు, ఫ్యామిలీ ఫ్రెండ్స్... దూరమవుతున్న వ్యవహారం జగన్ కు ఏమి నేర్పుతుందనేది ఆసక్తిగా మారింది. దీనికి కారణం... అధికారంలో ఉంటే కిందా పైనా, చిన్న పెద్ద తెలియకుండా నడుచుకున్న వ్యవహార శైలే కారణమా..? నలుగురు కోటరీని చుట్టూ పెట్టుకుని, ఒంటెద్దు పోకడలకు పోయారని చెబుతోన్న వైనమే కారణమా..? పరిపూర్ణంగా రాజకీయాలు ఒంటబట్టించుకోకపోవడం కారణమా..? జగన్ కి ఇప్పటికైనా స్పష్టత వస్తే వైసీపీ సేఫ్ అని అంటున్నారు! ఆత్మ పరిశీలనకు ఇంతకు మించిన సువర్ణావకాశం లేదని చెబుతున్నారు!

## సీఎం చంద్రబాబు ఇంట తీవ్ర విషాదం

విషమించడంతో తుదిశ్వాస విడిచారు. ఇక తన చిన్నన్న అనారోగ్య కారణాలతో నేడు నారా లోకేష్ అసెంబ్లీ సమావేశాలతో పాటు ఇతర కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకొని హైదరాబాద్ లోని ఆసుపత్రికి చేరుకున్నారు. సీఎం చంద్రబాబు కూడా మహారాష్ట్ర పర్యటన రద్దు చేసుకొని హైదరాబాద్ కి తిరిగి వస్తున్నారు.

**రామ్మూర్తి నాయుడు ప్రస్థానం :** నారా రామ్మూర్తి నాయుడు 1952లో ఉన్నారా ఖర్జూర నాయుడు, అమ్మణమ్మ దంపతులకు రెండవ సంతానంగా జన్మించారు. రామ్మూర్తి నాయుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారిలో ఒకరు హీరో నారా రోహిత్ కాగా, మరొకరు నారా గిరీష్. 1994 నుండి 1999 వరకు చంద్రగిరి శాసనసభ నియోజకవర్గానికి టిడిపి తరపున ఎమ్మెల్యేగా రామ్మూర్తి నాయుడు పనిచేశారు.

**అనారోగ్యంతో రాజకీయాలకు దూరంగా చంద్రబాబు సోదరుడు :** రామ్మూర్తి నాయుడు కొంతకాలం పాటు టీడీపీ లో కీలకంగా పనిచేసిన ఆయన ఆ తర్వాత తన అనారోగ్య కారణాల దృష్ట్యా రాజకీయాలకు దూరమై ఇంటికే పరిమితమయ్యారు. నారా రామ్మూర్తి నాయుడు మరణ వార్త సీఎం చంద్రబాబు కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. రామ్మూర్తి నాయుడు మరణం పట్ల టిడిపి శ్రేణులు కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నారు.

**నారా వారి పల్లిలో అంత్యక్రియలు :** ఇక మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి బయలుదేరిన చంద్రబాబు అక్కడ ఎన్నికల ప్రచారంలో పాల్గొనాల్సి ఉండగా సోదరుడి మృతితో ఆయన తన ప్రచార కార్యక్రమాన్ని రద్దు చేసుకుని తిరిగి వస్తున్నారు. రామ్మూర్తి నాయుడు గారి అంత్యక్రియలు ఆయన స్వగ్రామం నారా వారి పల్లిలో జరగనున్నట్టు సమాచారం.

## 'ఆంధీ కళ్యాణ్'

నెటిజన్లు. ఈ సందర్భంగా మైకందుకున్న పవన్ కళ్యాణ్... జై భవానీ, జై శివాజీ, జై మహారాష్ట్ర అంటూ ప్రారంభించారు. ఈ సందర్భంగా... ఇది ఛత్రపతి శివాజీ పరిపాలించిన భూమి, ఇది ఆయన నడిచిన నేల, ఇంతటి వీరత్వం కలిగిన గడ్డ మహారాష్ట్ర అంటూ కొనసాగించారు. మరాఠా ప్రజలందరికీ హృదయపూర్వక నమస్కారాలు తెలిపారు. తాను.. మరాఠా వీరులకు నివాళి అర్పించడానికి, ఆ యోధుల పోరాటాలు గుర్తు చేసుకోవడానికి.. శివాజీ మహరాజ్ పాలనను, స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తిని గుర్తు చేసుకోవడానికి వచ్చానని.. అంబేద్కర్ జన్మించిన నేలపై నివాళులు అర్పించడానికి వచ్చానే తప్ప.. ఓట్లు అడగడానికి రాలేదని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో డెగ్లూరులో ఎంతో అభివృద్ధి జరుగుతోందని.. ప్రతీ ఇంటికీ తాగునీటి సౌకర్యం, హేమద్పంతి ఆలయ అభివృద్ధి జరుగుతోందని.. అభివృద్ధి కొనసాగాలంటే ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని.. డెగ్లూర్ అసెంబ్లీ అభ్యర్థిగా ఎన్డీయే సభ్యుడి విజయం ఎంతో అవసరం అని అన్నారు. అంతకముందు మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్ మాట్లాడుతూ... ఇవాళ డెగ్లూర్ కు వచ్చింది పవన్ కళ్యాణ్ కాదని.. 'ఆంధీ కళ్యాణ్' (తుపాను కళ్యాణ్) అని అభివర్ణించారు.

# విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం/ నవంబర్/17/2024




www.viswamvoice.com

## జీఎస్టీపై ఒక శాతం అదనంగా సర్ చార్జీయా

**సంపద సృష్టించడమంటే ఇదేనా?**
**ఇప్పటికే మండుతున్న నిత్యావసర వస్తువుల ధరలు**
**సామాన్య ప్రజలు ఎలా బతకాలి చంద్రబాబు గారూ..**
**ఇసుక అమ్ముకుంటున్నారని అధికార పార్టీ వాళ్లే చెబుతున్నారుగా**
**రాష్ట్ర ప్రభుత్వ తీరుపై**
**మాజీ ఎంపీ,రాష్ట్ర అధికార ప్రతినిధి భరత్ రామ్ విమర్శలు**

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయా యని, ఇది చాలదన్నట్లు కొత్తగా జీఎస్టీపై ఒక శాతం అదనంగా సర్ చార్జీ పెంచడానికి రంగం సిద్ధం చేయడం దారుణమని మాజీ ఎంపీ, వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ధ్వజమెత్తారు.ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ని కలుసుకుని ఒక శాతం అదనంగా జీఎస్టీ పెంచుకోడానికి అనుమతి ఇమ్మని కోరడం దారుణమన్నారు. సంపద సృష్టించడమంటే ఇదేనా అని ఆయన నిలదీశారు. శనివారం మధ్యాహ్నం రాజమండ్రి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇష్టం వచ్చినట్లు హామీలు గుప్పించి, సంపద సృష్టించి వీటిని అమలు చేస్తామని చెప్పారని గుర్తుచేసారు.ఇలా టాక్స్ లు పెంచుకుంటూ పోవడమే సంపద సృష్టించడం అవుతుందా అని ఆయన వాపోయారు. ఇప్పటికే నిత్యావసర వస్తువులైన ఉప్పు, పప్పు, ఉల్లిపాయలు వంటి ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజల నడ్డి విరిచేలా చేసారని ఆయన అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలోనే ఇలా ఒకశాతం జీఎస్టీ పెంచాలని చూడడం ఎంతవరకు న్యాయమని భరత్ రామ్ ప్రశ్నించారు. నేరుగా కేంద్ర ఆర్థిక మంత్రిని దీని గురించి వెసులుబాటు కల్పించాలంటూ నిస్సిగ్గుగా అడగడం శోచనీయమన్నారు. పూర్వం కొందరు రాజుల కాలంలో ప్రజలపై పన్నులు వేసి, ఖజానాలు నింపుకునేవారని విన్నామని, ఇప్పుడు చంద్రబాబు తీరు చూస్తుంటే, అదే పద్ధతి కన్పిస్తోందని ఆయన ఎద్దేవా చేసారు. విజయవాడ వరదలు వచ్చాయని, రాష్ట్ర ప్రజలంతా ఒక శాతం టాక్స్ కట్టాలని చెప్పడం చంద్రబాబు స్టైల్




సెల్ఫ్ ఫైనాన్స్ సిస్టమా, ఇదేనా అమరావతి మోడల్ అని భరత్ ప్రశ్నించారు. నిజానికి వరదల పేరుచెప్పి కొన్ని వందల కోట్లు కలెక్ట్ చేసారని, ఆ డబ్బు ఎలా పక్కదారి పట్టించారో అందరికీ తెలుసునన్నారు. ఇప్పుడు మరోసారి టాక్స్ పేరుతో ప్రజలను మోసగిస్తున్నారని ఆయన అన్నారు. ఇక వైఎస్సార్సీపీ అధికారంలో ఉండగా తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉండగా,విద్యుత్ స్మార్ట్ మీటర్లు - ఉరితాళ్ళు వేయవద్దు అని చంద్రబాబు అన్నారని, ఇప్పుడు తెలుగుదేశం అధికారంలోకి వచ్చేసాక స్మార్ట్ మీటర్లు వచ్చేశాయ్ అని అంటున్నారని, ఆయన ప్రస్తావించారు. చంద్రబాబు అధికారంలో ఉంటే ఒకలా..ప్రతిపక్షంలో ఉంటే మరోలా ప్రవర్తిస్తారా అని ఆయన ప్రశ్నించారు. ఇదేం రెండు నాల్కల ధోరణి అని ఆయన ప్రశ్నించారు. ఐదు నెలల్లో రూ.57వేల కోట అప్పులు చంద్రబాబు చేశారని, ఐదు నెలల తర్వాత ప్రవేశపెట్టిన బడ్జెట్లో టీడీపీ చెప్పిన అబద్ధాలు స్పష్టమయ్యాయని, ఎందుకంటే, గతంలో వైఎస్జగన్ రూ.14 లక్షల కోట్లు అప్పు చేశారని ఆరోపించారని ఇప్పుడు అసెంబ్లీ సాక్షిగా సుమారుగా రూ. 6 లక్షల 75వేల కోట్ల అప్పులు మాత్రమే ఉన్నాయని తేల్చారని భరత్ రామ్ పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్ల పేరు చెప్పి రూ.11వేల కోట్లు ప్రజలపై రుద్దేందుకు చంద్రబాబు ప్రణాళిక రూపొందిస్తున్నారని, నవంబర్ 15 నుంచి యూనిట్ రూపాయి 58 పైసలు పెంచేందుకు బాదుడు సిద్ధం చేశారని ఆయన ఆరోపించారు. బియ్యం రేట్లు దగ్గర నుంచి ఏది చూసినా గత ప్రభుత్వానికి, ఇప్పటికీ తేడా స్పష్టంగా ఉందని భరత్ విమర్శించారు. ఉచిత ఇసుక అన్నారేగాని అలా జరగడం లేదని, టీడీపీ ఎమ్మెల్యేలు యథేచ్ఛగా ఇసుక అమ్ముకుంటున్నారని భరత్ ఆరోపించారు. మీ పార్టీ వాళ్ళే చెబుతన్నారని, అసెంబ్లీలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కూడా చెప్పారని భరత్ పేర్కొన్నారు. ఫేక్ ఐడి లు క్రియేట్ చేయడం, ఆ ఐడి ల ద్వారా గోబెల్స్ ప్రచారం చేస్తూ, మనుషుల వ్యక్తిత్వాన్ని, మనుషుల క్యారెక్టర్ను అసాసినేట్ చేయడం దారుణమని ఆయన అన్నారు. తల్లిని కించపరిచే విధంగా ఎవరైనా ఎందుకు పోస్టులు పెడతారా అని ఆయన ప్రశ్నించారు. విజయమ్మను విజయమ్మ అని, షర్మిలను షర్మిలమ్మ అని పిలిచే అలవాటు జగనన్నకు ఉందని, ఆ విజ్ఞతను ప్రజలు గమనించాలని ఆయన కోరారు.ప్రజలను మోసగించి , ఓట్లు వేయించుకుని ఇష్టం వచ్చినట్లు వ్యవహారించడం దారుణమని ఆయన అన్నారు.

### మండపేటను రాజమహేంద్రవరంలో
## విలీనం చేయాలి
**శాసనసభలో గళ మెత్తిన ఎమ్మెల్యే వేగుళ్ళ**



**మండపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట నియోజకవర్గాన్ని రాజమహేంద్ర వరం కేంద్రంగా ఏర్పాటు అయిన తూర్పుగోదావరి జిల్లాలో తక్షణమే విలీనం చేయాలని మండపేట నియోజకవర్గ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. శాసనసభ సమావేశా లలో శనివారం జీరో అవర్ లో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జిల్లాలు పునర్విభజన చేపట్టారన్నారు. అప్పట్లో మండపేటను అమలాపురం కేంద్రంగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఏర్పాటు చేశారన్నారు. దీంతో ప్రజలు దీనిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారన్నారు. వైసీపీ, కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ, జనసేన, కమ్యూనిస్టులు అన్ని పార్టీలు కలిసి అమలాపురంలో విలీనానికి తీవ్రంగా వ్యతిరేకించారని పేర్కొన్నారు. తమను రాజమహేంద్రవరంలో విలీనం చేయాలంటూ పెద్ద ఎత్తున నిరసన ఆందోళనలు ఉద్యమాలు చేశారని పేర్కొన్నారు. అక్కడి వైఎస్ఆర్ ఇన్చార్జ్ స్వార్థంతో మండపేటను అమలాపురంలో కలిపారన్నారు. అమలాపురంలో ఆయనకు ఆస్తులు ఉండడంతో ఈ నియోజకవర్గాన్ని ఆ జిల్లాలో విలీనం చేశారని పేర్కొన్నారు. కాగా మండపేట నియోజవర్గం నుండి అమలాపురం వెళ్లాలంటే 70 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉంటుందన్నారు. రాజమండ్రి అయితే కేవలం 18 కిలోమీటర్లు చేరుకోవచ్చని తెలిపారు. జీవన సరళి, సాంస్కృతిక సామాజిక చారిత్రక సంబంధాలన్నీ రాజమహేంద్రవరం తోనే మండపేట కు ముడిపడి ఉన్నాయన్నారు. విద్యా, వైద్య ,ఆరోగ్య, వాణిజ్య అవసరాల కోసం అనునిత్యం మండపేట నియోజవర్గ ప్రజలు రాజమహేంద్రవరం వెళ్లి వస్తూ ఉంటారన్నారు. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం కేంద్రంగా ఉన్న తూర్పుగోదావరి జిల్లాలో మండపేట నియోజకవర్గాన్ని విలీనం చేయాలని విజ్ఞప్తి చేశారు. మండపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రజల సెంటిమెంటును గౌరవిస్తూ త్వరగా నిర్ణయం తీసుకోవాలని శాసనసభ ద్వారా ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే కోరారు.

### రామ్మూర్తి నాయుడు సేవలు
## సదా స్మరణీయం
**సీఎం చంద్రబాబు సోదరుడు మృతికి మంత్రి సుభాష్ సంతాపం**



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మరణంపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్.ఆయన మృతి తెలుగు దేశం పార్టీకి, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు తీరని లోటుగా పేర్కొన్నారు.నారా రామ్మూర్తి నాయుడు 1994 నుంచి 1999 వరకు చంద్రగిరి శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ విశేష సేవలు అందించారని మంత్రి సుభాష్ గుర్తు చేశారు. శాసనసభ్యుడిగా,మంచి మనసున్న మనిషిగా ప్రజలకు సేవ చేశారని, ఆయన విశిష్టమైన సేవలు, నిరాడంబరత మరవలేనివని మంత్రి సుభాష్ స్మరణకు తెచ్చు కున్నారు. నారా రామ్మూర్తి నాయుడు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు.రామ్మూర్తి నాయుడి సేవలను తెలుగు ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

### బూత్ ఎన్నికల కమిటీ సభ్యులు
## ప్రత్తిపాడులో సమావేశం



**ఏలేశ్వరం, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా నియోజకవర్గ కేంద్ర మైన ప్రతిపాడులో భారతీయ జనతా పార్టీ సంఘటన పర్వ్ 2024లో భాగంగా బూత్ కమిటీ ఎన్నికలకి సంబంధించి శనివారం భారతీయ జనతా పార్టీ ఆఫీసు నందు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎన్నికల అధికారిగా నియ మింపబడిన మట్టా మంగరాజు,సహాయ ఎన్నికల అధికారిగా కామినేని జయశ్రీ విచ్చేసారు.వారికి కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మడి వెంకట్రావు,నియోజవర్గ కన్వీనర్ సింగిలిదేవి సత్తి రాజు స్వాగతం పలికారు.ఎన్నికల ఆర్వోగా పతివాడ వెంకటేశ్వరరావు, ఏఆర్ఓ మేడసాని సత్యనారాయణ, ప్రతిపాడు మండలం అధ్యక్షులు కందా వీరాస్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు జోగురాజు, ప్రతిపాడు మండలం ఉపాధ్యక్షులు ఊటా వీరబాబు, నానిపల్లి శ్రీనివాస్, సూర్యనారాయణతదితరులు పాల్గొన్నారు.

### సముద్రపు ముంపు బెడద
## నివారించేందుకు సర్వే
### జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్





**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** అమలాపురం నవంబర్ 16: కోనసీమ జిల్లాలో కోస్తా తీరం వెంబడి ఉన్న డ్రైనేజీలు, సముద్రపు ముంపు మూలం గా పంట పొలాలకు ముంపు బెడద నివారణక్షై పూర్వపు భౌగోళిక స్థితిగతులు, ప్రస్తుత స్థితిగతులను క్షుణ్ణంగా శాస్త్ర యుక్తంగా అధ్యయనం చేసేందుకు డ్రోన్ టెక్నాలజీతో లైడర్ సర్వే నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్ర తీరం వెంబడి డ్రైనేజీల మురికి నీరు మరియు సముద్రపు ముంపు బెడద నివారించేందుకు సర్వే మరియు అధ్యయనం నిర్వ హిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సర్వే అనంతరం పూర్వపు, ప్రస్తుత డ్రైనేజీల స్థితిగతులు, సముద్రపు ముంపు భౌగోళిక స్థితిగతులు గ్లోబల్ వార్మింగ్ శాస్త్రీయ కారణాలు వంటి వ్య త్యాసాలను బేరీజు వేసి గ్యాప్లను పూరిస్తూ పంటలకు ముంపు బెడద లేకుండా కార్యాచరణ ప్రణా ళికలు సిద్ధం చేయడానికి సన్నాహాలు చేయడం జరు గుతుంద న్నారు. గతంలో ఈ సర్వే నిర్వహణకు సంబం ధించి లో సేకరించిన డేటాలు ఉన్నట్ల యితే వాటిని కూడా సేకరించాలని అధికారులు సూచించారు ఈ డ్రోన్ టెక్నాలజీతో లైడర్ సర్వే ద్వారా క్షుణ్ణంగా డేటాను సేకరిస్తూ అధ్యయనం చేస్తూ ముంపుకు గల కారణాలను అన్వేషిస్తూ గతానికి, ప్రస్తు తానికి మధ్య ఉన్న గ్యాప్ లను పూరిస్తూ ముంపు బెడద నివారణ చర్యలు శాస్త్రీయంగా బలోపేతం చేయడం జరుగుతుందని తద్వారా కోస్తా తీర ప్రాం తంలో మరింత విస్తీర్ణంలో పంటల సాగుకు కూడా అవకాశాలను మెరు గుపరచడం జరుగుతుంద న్నారు. అన్ని కోణాలలో ముంపు బెడద నివారణ కొరకు ఈ సర్వే దోహద పడగలదని ఆయన స్పష్టం చేశారు బంగ్లాదేశ్లో ఇటువంటి సర్వే నిర్వహించడం జరిగిం దని ఆ యొక్క డేటాను కూడా పరిగణన లోనికి తీసుకోవాలని సర్వే ఆఫ్ ఇండియా అధికారిక సర్వేయరు సుందర్రావును జిల్లా కలెక్టర్ కోరారు. టెక్నికల్ ఫుటేజ్ అందించే ఏజెన్సీలను కూడా ఎంపిక చేయాల్సిన అవసరం ఉన్నదని ఆయన సూచించారు. ఈ యొక్క సాంకేతికతను అందించే ఏజెన్సీలకు ఎకరాకు సర్వే ద్వారా ఎంత మొత్తంలో చార్జీలు విధిస్తారో అంచనాల రూపొందించాలన్నారు కోస్తా తీరం వెంబడి మేజర్ డ్రైనే జీలు సముద్రపు ముంపు సంబంధించి పూర్తి స్థాయిలో సర్వే నిర్వ హించాల్సి ఉంటుందన్నారు. ఈ డ్రోన్ టెక్నాలజీతో లైడర్ సర్వే పూర్వపు ప్రస్తుత స్థితిగతు లను పూర్తిగా అధ్యయనం చేసేందుకు దోహదపడు తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో సర్వే ఆఫ్ ఇండియా అధికారిక సర్వేయర్ సుందర్ రావు, ఆర్కిటెక్ కిరణ్, జిల్లా డ్రైనేజీ విభాగం కార్యని ర్వాహక ఇంజనీర్ ఎన్ వి. వి కిషోర్, జిల్లా అటవీ శాఖ అధికారి ఎంవీ ప్రసాదరా వు, జలవరంల శాఖ కార్య నిర్వాహక ఇంజనీర్ బి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

### పోలిశెట్టి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న
## మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్,కూటమి నాయకులు పోలిశెట్టి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు శనివారం రాత్రి ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హాజ రయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి సీనియర్ నాయకులు పోలిశెట్టి చంద్రశేఖర్ పార్టీ కార్యక్రమాల్లో,తనదైన పాత్ర పోషిస్తూ,కూటమి కార్యకర్తలు,నాయకులను ప్రోత్సహిస్తున్నార న్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా తన సంపూర్ణ సహకారం అందిస్తున్నారని మంత్రి వివరించారు.అనంతరం భారీ కేక్ ను కట్ చేయించి చంద్రశేఖర్ కు పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు.అసెంబ్లీ సమావేశాల్లో బిజీ బిజీగా ఉన్నా మంత్రి సుభాష్ తన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనటం చాలా ఆనందంగా ఉందని పోలిశెట్టి చంద్రశేఖర్ ఆనంద వ్యక్తం చేశారు.ఈ జన్మ దిన వేడుకల్లో పలువురు కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు అందజేశారు.

### నాటి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీపై
## దుష్ప్రచారం
**వైసీపీ సోషల్ మీడియా అల్లరి మూకలపై చర్యలు తీసుకోవాలి**

**దిశా చట్టం నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలి**

**అసెంబ్లీలో స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వినతి**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ పాలనలో కల్తీ మద్యం మృతులపై అసెంబ్లీలో మాట్లాడిన నాటి ఎమ్మెల్యే, తన సతీ మణి ఆదిరెడ్డిభవాని పైన, తన కుటుంబం పైనా దుష్ప్రచారం చేసిన వైసీపీ సోషల్ మీడియా అరాచక మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ గత ఐదేళ్ళలో టీడీపీ, జనసేనలో యాక్టివ్ గా ఉండే కీలక నాయకులపై వైసీపీ సోషల్ మీడియాలో అసభ్యకర, అభ్యంతరకర పోస్టులతో ఇబ్బంది పెట్టారని, ఒక క్రైం సిండికేట్ గా తయారై ఇవన్నీ చేశారని తెలిపారు. మద్యాన్ని ఆదాయ వనరుగా చేసుకున్న వైసీపీ ప్రభుత్వంలో కల్తీ మద్యం వల్ల ప్రాణాలు కోల్పోయిన వారి గురించి నాడు మహిళా ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని అసెంబ్లీలో ఎత్తి చూపారని, దీంతో వైసీపీ సోషల్ మీడియా ద్వారా ఎమ్మెల్యే భవానితోపాటు తమ కుటుంబాన్ని కూడా దారుణంగా ట్రోల్ చేశారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సభ దృష్టికి తీసుకెళ్లారు. నాటి స్పీకర్ తమ్మినేని సీతారాంకు రికార్డుడుగా ఫిర్యాదు చేసినా చర్యలు లేవని, రెండుసార్లు తాము కూడా మాట్లాడినా తమ్మినేని సీతారాం పట్టించుకోలేదని విచారం వ్యక్తం చేశారు. ఇప్పుడు వైసీపీ సోషల్ మీడియా మూకలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడును కోరారు. అలాగే దిశాచట్టం లేకపోయినా రాజమండ్రిలో మొదటి దిశా పోలీసు స్టేషన్ అంటూ ఆర్భాటంగా ప్రారంభించారని, నాటి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని ఆ స్టేషన్ లో తనపై జరిగిన దుష్ప్రచారంపై మొదటి కేసు నమోదు చేయిస్తే ఎలాంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. పైగా ట్రాఫిక్ సిగ్నల్ లైట్లవద్ద మగవాళ్ళ సెల్ ఫోన్ లో కూడా దిశా చట్టాన్ని డౌన్ లోడ్ చేయించారనితెలిపారు. ఇలాంటి వాటికోసం దిశా చట్టంపై ఎన్ని నిధులు ఖర్చుపెట్టారో ఇప్పుడు విచారణ జరిపించాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పీకర్ అయ్యన్న పాత్రుడును కోరారు.



### జిల్లా అండర్ 13 చెస్ ఛాంపియన్‌గా
## సాయి అద్విత్ మహేష్‌కుమార్

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో జిల్లాస్థాయి అండర్ 13 చెస్ ఛాంపియన్షిప్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో సహస్ర ఇంటర్నేషనల్ స్కూల్‌కి చెందిన సాయి అద్విత్ మహేష్ కుమార్ ప్రథమ స్థానం సాధించడం జరిగింది. ఈ సందర్భంగా సాయి అద్విత్ మహేష్‌కుమార్‌ను సహస్ర పాఠశాల డైరెక్టర్ రవణం వేణుగోపాల్, ప్రిన్సిపల్ గౌస్య బేగం అభినందించారు.



### నూతన ఆర్డీఓను
## మర్యాదపూర్వకంగా కలిసిన జి.వి.రావు

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం నూతన ఆర్డీఓ దేవరకొండ అఖిలను మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రావు ఆర్డీఓ కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం రావు మాట్లాడుతూ మహిళా సాధికారతను చాటుతూ, ఉన్నత పదవి సాధించి నేటి యువతులకు ఆర్డీఓ అఖిల స్ఫూర్తిగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా జి.వి.రావు,ఆర్డీఓకు తమ విద్యా సంస్థలలో అధిక సంఖ్యలో గ్రామీణ ప్రాంతాల బాలికలే విద్యాభ్యాసం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బాలిక విద్యావ్యాప్తికి జి.వి రావు కృషి చేయడం హర్షణీయం అని పేర్కొన్నారు.



### పోర్టు ఫోలియో
## జడ్జిని కలిసిన న్యాయవాదులు



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పోర్టుఫోలియో జడ్జి జస్టిస్ నయనాల జయసూర్యని శనివారం స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కలిశారు. ద్రాక్షారామ భీమేశ్వర స్వామి వారి దర్శనార్థం వెళుతున్న హైకోర్టు న్యాయమూర్తి రామచంద్రపురంలో కొద్దిసేపు ఆగారు ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ, సాయి ప్రసాద్ వాడ్రేవు ల ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల రామచంద్ర పురానికి అదనపు జిల్లా కోర్టు మంజూరు అయిన సంగతి విదితమే, ఈ కోర్టు ప్రారంభోత్సవ తేదీ కోసం ఆయన్ని సంప్రదించారు. తొలుత ఆయనకు స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కె. వెంకటేశ్వరరావు,జడ్జి లు. నిజామ్ శారద, వి.నాగేశ్వరరావు నాయక్‌లు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డి.ఎస్.ఎస్. శర్మ,పలివెల సత్యనారాయణ, సహా కార్యదర్శి వీరెడ్డి, జూనియర్ న్యాయవాదుల ప్రతినిధి పిల్ల పృథ్వీ, న్యాయవాదులు డిపి శాస్త్రి,బుద్ధవరపు సూర్యనారాయణ, హైకోర్టు న్యాయవాది కె.అప్పారావు, స్థానిక సీనియర్ న్యాయవాదులు పి.సంపత్‌రావు, వాకలపూడి జయశంకర్, బులుసు వెంకటేశ్వరరావు గాలింకి చిట్టిబాబు, దోమ్మల పాటి సత్యనారాయణ, వనితా శ్రీ,తదితరులు పాల్గొన్నారు.

# పసుపు పీతల సాగుకు 5 ఎకరాలు భూమి కేటాయింపు

## మత్స్యశాఖ కమిషనర్ టి.డోలాశంకర్




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాట్రేనికోన నవంబరు 16 మండల పరిధిలో చిరయానం గ్రామంలో పసుపు పీతల యాచరి కి కేటాయించిన ఐదు ఎకరాల భూములను శనివారం మత్స్య శాఖ కమిషనర్ టి డోలాశంకర్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. ఈ సందర్భం గా కమిషనర్ పీతల సాగు ఆక్వారైతులతో స్థానికంగా పసుపు పీతల సాగుకు అనువైన పరిస్థి తులు గూర్చి ఆరా తీశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమిళనాడు యాచరీ నుండి ఒక్కొక్క పీతను 12 రూపాయలు కొనుగోలు చేసి మూడు రూపాయలు రవాణా చార్జీలు చెల్లిస్తున్నప్పటికీ సుమారు 1300 కిలోమీటర్లు ప్రయాణం మూలంగా పసుపు పీతల పిల్లలు 50 శాతం చనిపోతున్నాయని కావున స్థానికంగా పసుపు పీతల పిల్లలను ఉత్పత్తి చేస్తే తమ పీతల సాగుకు ఎంతో అనుకూ లంగా ఉంటుందని వారి పేర్కొన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసే యాచరి ద్వారా పీత పిల్లలను అందించినట్లయితే నూటికి నూరు శాతం బ్రతికేందుకు అవకాశాలు మెండుగా ఉంటాయ న్నారు అదేవిధంగా మూడు రూపాయలు ప్రయాణం చార్జి ఆదమ వుతుందని వారు కమిషనర్ కు వివరిం చారు. స్థానికంగా పసుపు పీతల యాచరి నెలకొల్పి తే ఈ ప్రాంతా నికి ఎంతో మేలు జరుగుతుందని వారు కమిషనర్ కు తెలి పారు. రాష్ట్రంలో ఇది మొట్టమొదటి ప్రాజెక్టుగా నిలుస్తుందని పీతల సాగు రైతులకు ఎంతో లబ్ధిని చేకూరుస్తుంద అనడంలో అతిశయోక్తి లేదన్నారు. జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ , రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రత్యేకత చొరవ తీసుకొని కేవలం 15 రోజులలో ఐదు ఎకరాల భూమిని యాచరి కి కేటాయించడం ఆనంద దాయకమన్నారు సుమారు రెండు కోట్ల 75 లక్షల అంచనా వ్యయం తో ఈ ప్రాజెక్టును ప్రతిపా దించడం సంతోషదాయకమన్నారు. కమిష నర్ డోలా శంకర్ మాట్లాడుతూ యాచరీ నెలకొల్పడానికి అనువైన పరిస్థితులు స్థానికంగా ఉన్నాయని కేవలం అందరి సమన్వయంతో నాలుగు మాసాలలో యాచరీని నెలకొల్పడం జరుగుతుందని పీతల సాగు రైతులకు వివరిం చారు.



ఈ ప్రాంత భౌగోళిక పరిస్థితులు పీతల సాగుకు అను కూలంగానే ఉన్నదని ఆయన స్పష్టం చేశారు గ్రామ పెద్ద ఎన్ నాగేశ్వ రరావు ఈ ప్రాంతంలో పీతల సాగు గూర్చి కమిషనర్ వారికి కూలంకషంగా విశదీకరించారు ఈ సందర్భంగా కమిష నర్ ప్రాంతంలో యాచరి ని పెట్టడానికి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ నేషన్స్ అభివృద్ధి ప్రోగ్రాం ప్రతినిధి సుదీప్, జిల్లా మత్స్యశా ఖ అధికారి ఎం శ్రీనివాస్, జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకు లు ఎల్బీఎస్ వర్ధన్ ఎఫ్ డి ఓ గోపాలకృష్ణ గ్రామ మత్స్య శాఖ సహాయ కులు లోవరాజు బాలయోగి, మీనా కుమారి రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## బాల విద్యార్థి గణపతి సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి హోమం

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** బాల విద్యార్థి గణపతి సంఘం ఆధ్వర్యంలో దుడ్డువారి అగ్రహారం బాల విద్యార్థి గణపతి ఆలయంలో శనివారం ఉపద్రష్ట కృష్ణమూర్తి కుమారులు పూజలు మరియు లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమలాపురం పట్టణం లో ప్రముఖులు, రాజకీయ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తదుపరి ఆలయం వద్ద అఖండ అన్న సమారాధన జరిగింది. ఈ కార్యక్రమం లో వేల సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామి వారి ప్రసాదం స్వీకరించడం జరిగింది. దుడ్డువారి అగ్రహారం బాల విద్యార్థి గణపతి సంఘం సభ్యులు ఈ కార్యక్రమం ఘనంగా



నిర్వహించినందుకు పెద్దలు యువత కు అభినందనలు తెలిపారు

# సీఎం చంద్రబాబు సోదరుడు కన్నుమూత

## సంతాపం తెలిపిన బి.జె.పి. నాయకుడు యాళ్ల


**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** సీఎం చంద్రబాబు సోదరుడు నారా రామూర్తి నాయుడు మృతి పట్ల బీజేపీ సంతాపం తెలిపిన బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు



**నారావారిపల్లిలో జరగనున్న రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలు**

ఏపీ సీఎం చంద్రబాబు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి కన్ను మూశారు. కొంతకాలంగా అనారోగ్య కారణాల తో చికిత్స తీసుకుంటున్న ఆయన హైదరాబాద్ లోని ఎఐజీ హాస్పిటలో మరణించారు. 1994-99 మధ్య చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పనిచేశారు. వారి మృతి పట్ల సంతాపం తెలిపిన వారిలో బిజెపి జిల్లా అధ్యక్షుడి యాళ్ల దొరబాబు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు కొండేటి ఈశ్వర్ గౌడ్ వెంపరాల భాస్కర్ శాస్త్రి చిత్తూరు రాజేశ్వరి చిలకమర్రి కస్తూరి అరిగిల తేజ వెంకటేష్ సంతాపం తెలిపినవారిలో ఉన్నారు

### జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా
## పాత్రికేయ మిత్రులకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ సన్మానం





**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం బులియన్ మార్కెట్ బిల్డింగ్ నందు ది అమలాపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోణం సత్యవరప్రసాద్ అధ్యక్షతన పాత్రికేయ మిత్రుల కు సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు కొండేపూడి సత్యనారాయణ, పరసా సుబ్బారావు, కొర్లపాటి ప్రదీప్, మహ్మద్ బషీర్ చవ్వాకులు నాని, రంబాల సత్యనారాయణ, ఆకుల రవితేజ, జనిపిరెడ్డి సురేష్ లను ఛాంబర్ అధ్యక్షులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ అధ్యక్షులు మరియు అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు విచ్చేసి జర్నలిస్టుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఉపాధ్యక్షులు చిట్టూరి పెదబాబు, సెక్రటరి కొమ్మూరి వెంకటచల ప్రసాద్, ట్రెజరర్ దొమ్మేటి సాయి బాబు, ముఖ్య సలహాదారులు నల్లా పవన్ కుమార్, చింతలపూడి సత్తిబాబు, కంచిపల్లి అబ్బులు, బులియన్ మార్కెట్ అధ్యక్షులు మేడిచర్ల త్రిమూర్తులు, వాసిరెడ్డి సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఆశెట్టి శ్రీను, అనుపోజు శీను, నమ్మిన వీరబాబు, మానే ప్రకాష్, అరిగెల నాని తదితరులు పాల్గొన్నారు.

### గ్రాడ్యుయేట్ ఓటర్లు నమోదు ప్రక్రియ
# సులభతరం చెయ్యాలి

## ఓటు నమోదుపై గ్రాడ్యుయేట్ ఓటర్లు ఆందోళన

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** త్వరలో ఉభయ గోదావరి జిల్లాలలో పట్టభద్రుల ఎమ్.ఎల్.సి.ఎన్నికలు జరగనున్నాయి అనేది విధితమే, ఇందులో భాగంగా ఓట్ల నమోదు ప్రక్రియ నవంబర్ 6వ తారీకు వరకు ఓ మోస్తారుగా నమోదు అయ్యింది, తరువాత ఇండిపెండెంట్ అభ్యర్థి గౌతమ్ కొల్లు పలుమార్లు కలెక్టర్ కి పిర్యాదు చెయ్యడం తో పాటు ఎన్నికల కమీషనర్ వివేక్ యాదవ్‌కి కూడా ఓటరు నమోదు గడువు తేది పెంపు కోసం విజ్ఞప్తి చేయడం జరిగింది, అలాగే అధికారులు కూడా స్పందించి గడువు తేదీని నవంబర్ 20వ తేదీ వరకు పొడిగిస్తున్నట్టు పత్రిక ప్రకటన ఇవ్వడం జరిగింది దానితో తో పాటు పలు న్యూస్ యాప్ లలో కూడా ఈ యొక్క పొడిగింపు వార్త వైరల్ అవ్వడంతో పట్టభద్రుల ఓటర్లు హర్షం వ్యక్తం చేశారు, కానీ చాలా ఎమ్.అర్.ఒ.ఆఫీస్‌లలో నవంబర్ 6 తరువాత ఆఫ్లైన్ అప్లికేషన్‌లు తీసుకోవడం లేదు అని పట్టభద్రుల ఓటర్లు ఆందోళన చెందుతుంటే, సంబంధిత అధికారులు మాత్రం తమకు ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదని అందువలనే అప్లికేషన్ తీసుకోవడం లేదు అని సమాధానం ఇస్తున్నారు. దీని వెనక ఏమి జరుగుతుంది అని పట్టభద్రుల ఓటర్లతో పాటు,



ఇండిపెండెంట్ అభ్యర్థి గౌతమ్ కొల్లు ఆందోళన వ్యక్తం చేశారు, అలాగే తక్షణమే అధికారిక ఉత్తర్వులు అధికారులకు పంపాలని ఓటు నమోదు తేదీ మరికొన్ని రోజులు పెంచాలని గౌతమ్ కొల్లు డిమాండ్ చేసారు, పత్రిక ప్రకటన వచ్చి వారం రోజులు అవుతున్న అధికారులకు ఉత్తర్వులు జరి చేయక పోవడం కోసమెరుపు, అలాగే దీనిపై కూడా కలెక్టర్ కి కంప్లైంట్ కూడా ఇవ్వడం జరిగింది అని గౌతమ్ కొల్లు తెలిపారు,అలాగే గ్రాడ్యుయేట్ అనే వాడు ఎడ్యుకేషన్ పూర్తి అయ్యాక ఏదో జాబ్ చేసుకోవడానికి పొరుగు రాష్ట్రాలకో పక్క జిల్లాలకో వెళ్లి నివసిస్తారు, అంతే కాకుండా గవర్నమెంట్ ఉద్యోగులు ట్రాన్స్ఫర్ మీద వేరే వేరే ప్రాంతాలలో నివసిస్తు ఉంటారు.

వాళ్లందరిని వాళ్ల సొంత గ్రామాలకి వచ్చి సంతకాలు పెట్టాలని ఎవరైతే వెరిఫికేషన్ చేస్తున్నారో అంటే వి. అర్.ఒ. మరియు ఎమ్. అర్. ఒ.స్థాయి వ్యక్తులు అడగడం జరుగుతుంది ఇది ఎంత వరకు సమంజసం అని ఇలాంటివీ జరిగితే కొన్నిరోజులకి వోటింగ్ పద్ధతి పోయి వేలం పాట పద్ధతి వస్తుంది అని గౌతమ్ కొల్లు ఆవేదన వ్యక్తం చేసారు

# క్యాన్సర్ స్క్రీనింగ్‌పై ఇంటింటా సర్వే


**పిలేశ్వరపురం (కోనసీమ), విశ్వం వాయిస్ న్యూస్ :** కపిలేశ్వరపురం మండలంలోని అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 6 సచివాలయాల్లో క్షేత్రస్థాయి సిబ్బంది శనివారం క్యాన్సర్ స్క్రీనింగ్‌పై ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంగర పి హెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ పిఎంఎస్ డి.రత్నకుమారి ఆధ్వర్యంలో పీహెచ్ సి క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి 18 సంవత్సరముల పైబడిన వారికి ఇంటి వద్దనే క్యాన్సర్ పై స్క్రీనింగ్ చేసి అనుమానితులను ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరుగుతుందని, అనుమానం ఉన్నవారికి చికిత్స అందజేయడం జరుగు తుం దన్నారు. ఈ కార్యక్రమములో ఎంపిహెచ్ఈఓ జె.మల్లికార్జునుడు, హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.



# అసమానతలు లేని సమాజం కోసం పోరాడాలి

## చీకట్ల వెంకటేశ్వరరావు

**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** భూమి కోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం భారత విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరులను స్మరించుకుంటూ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ద్రాక్షారామ స్థానిక గుర్రాల పరంజ్యోతి స్మారక భవనంలో అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. సభలో ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి గోదావరిలోయ ప్రతిఘటన పోరాటయోధుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి చిత్రపటానికి, అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐ. ఎఫ్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు చీకట్ల వెంకటేశ్వరరావు,రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వెంటపల్లి భీమశంకరం మాట్లాడుతూ సమాజంలో దోపిడీ, పీడన, వివక్షత, అంటరానితనం వంటి సమస్యలు రూపుమాపాలని, అసమానతలు లేని సమ సమాజం కోసం విప్లవోద్యమంలో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయం గా అర్పించారని కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు వలన పేదోడు మరింత పేదోడుగాను, ధనవంతుడు మరింత ధనవంతులు గాను అవుతున్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాల వలన స్వదేశీ,విదేశీ కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచుపెడుతున్నారని, ప్రజల కోసం పోరాడుతున్న ప్రగతి శీల శక్తులపై, అభ్యుదయవాదులపై, తప్పుడు కేసులు పెట్టి నిర్బంధిస్తున్నారని ఆరోపించారు. పేదల పక్షాన గొంతు విప్పిన ప్రొఫెసర్ సాయిబాబాను అన్యాయంగా పదేళ్లు జైల్లో పెట్టి నిర్బంధించారని గుర్తు చేశారు. ఆదివాసి హక్కుల కోసం,అడవి,అటవీ ఉత్పత్తుల పరిరక్షణకై ఉద్యమిస్తున్న వారిని బూటకపు ఎన్కౌంటర్లతో చంపుతున్నారన్నారు. ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. దోపిడీ,పీడన, అసమానతలకు వ్యతిరేకంగా,సమ



సమాజం కోసం పోరాడడమే అమరులకు మనం ఇచ్చే నిజమైన నివాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చింత రాజారెడ్డి అంబటి కృష్ణ, వెంటపల్లి, రామకృష్ణ,చల్లపూడి పట్టాభి రామయ్య తదితరులు పాల్గొన్నారు.



## మూతపడ్డ జీడిపిక్కల ఫ్యాక్టరీ

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని చిన్నింపేట జీడి పిక్కల ఫ్యాక్టరీ శుక్రవారం రాత్రి అకస్మాత్తుగా లే ఆఫ్ ప్రకటించి తాళాలు వేసి యాజమాన్యం పరారయింది. ఈ నేపథ్యంలో కర్మాగారంలో పని చేస్తున్న కార్మికులు రోడ్డున పడ్డారు. కర్మాగారం వద్ద కార్మికులు బైఠా యించి నిరసన తెలిపారు. కార్మిక శాఖ అధికారులు వెంటనే స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఫ్యాక్టరీని ప్రభుత్వమే నడపాలి ఆకస్మికంగా లే ఆఫ్ ప్రకటించి 300 కుటుంబాలను రోడ్లు పడేసిన ఏలేశ్వరం మండలం చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని కొనసాగించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు.



## డంపింగ్ యార్డ్ ప్రతిపాదన విరమించుకోవాలి

**యు.కొత్తపల్లి, విశ్వం వాయిస్ న్యూస్:** వాకతిప్ప గ్రామానికి చెందిన ఎస్‌సి పేటలో ఏర్పాటు చేయబోయే డంపింగ్ యార్డ్ ప్రతిపాదన విరమించుకోవాలని సిపిఎం మండల నాయకులు గుర్రాల అప్పారెడ్డి కోరారు. శనివారం డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయవద్దు అంటూ రెవె న్యూ, మండల పరిషత్ కార్యాలయాల వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సి పేటను దరిచేర్చి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడానికి సలహాలు ఇచ్చే అంశాన్ని విరమించుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమం తప్పదన్నారు. వేరేచోట స్థలాన్ని సేకరించి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలి తప్ప ఎస్‌సిలు నివసిస్తున్న ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసే యోచన సరి కాదన్నారు. ఈ కార్యక్రమంలో డి.సత్యవేణి, ఎ.వీరబాబు, ఎ.వాసు, ఎ.సుబ్రమణ్యం, వి.సతీష్ పాల్గొన్నారు.


# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

కాకినాడ జిల్లా ఎడిషన్

ఆదివారం 17/నవంబర్/2024

www.viswamvoice.com






### కుంతీదేవి సంబరాలలో పాల్గొన్న ఆపద్బాంధవుడు
## ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్‌ఖాన్



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా,కూనవరం మండలంలోని టేకుల బోరు గ్రామంలో ఎస్సీ కాలనీలో ఉన్న గొంత్యేలమ్మ (కుంతీదేవి) ఉత్సవాలకు కాలనీ వాసులైన మహిళలు జమాల్ ఖాన్ చేస్తున్న సేవలను వారు పేదవారిపై చూపిస్తున్న ఆధార అభిమానాలను చూసి వారు చేస్తున్న కుంతి దేవి సంబరాలకు ఆహ్వానించడం జరిగింది అందులో భాగంగా వారు ఈరోజు వారి కాలనీలో ఉన్న కుంతి దేవి ఆలయాన్ని సందర్శించి వారు చేస్తున్న పండుగలకు ఇటు వంటి సంబరాలు మునుముందు బాగా చేసి దైవ భక్తిని పెంపొందించేలా ఉండాలని వారు వారికి సెలవు ఇవ్వడం జరిగింది ఆయన మత ప్రచారాలు చేస్తున్నాడని డబ్బులు ఇచ్చి లేదా ఆర్థికంగా వారిని ఆదుకున్న వారిని మతం మారమని ప్రోత్సహిస్తున్నారని అతనిపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. అతను నేటి వరకు ప్రజలకు ఆదుకోవడం తప్ప ఎప్పుడూ కూడా మతం మార్పిడులకు ఆయన నోటి నుండి రాలేదు కావాలని వారి సేవలను పేద ప్రజలకు ఆయనని దూరం చేయాలని వక్రబుద్ధితో కొంతమంది చేస్తున్న తప్పుడు ప్రచారాలు ఆయన ఇప్పుడు కూడా మా విన్నపం మీదే మా కుంతి దేవి ఆలయాన్ని సందర్శించడం జరిగింది. ఇలా తప్పుడు ప్రచారాలు చేయటం మానుకోవాలని ఎస్సీ కాలనీవాసులైన కుంతి దేవి దేవలయ కమిటీ సభ్యులు కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో ఎడవల్లి భాస్కరరావు పోడియం అప్పారావు చలికాని ఉమామహేశ్వరరావు మోతుగురి వెంకన్న( మెకానిక్) ఎడ్ల గణేష్ బాబు ఎడ్ల రాంబాబు తుర్లపాటి లక్ష్మీ కాలనీ మహిళలు పురుషులు పాల్గొన్నారు.

### పోలవరం నిర్వాసితులకు
# న్యాయం జరగాలని సీతంశెట్టి పిలుపు




**దెవిపట్నము, విశ్వం వాయిస్ న్యూస్:** రంప చోడవరం డివిజన్ లోని గోదావరి నదిపై పోలవరం ప్రాజెక్ట్ వల్ల ముంపు గురి అగుచున్న నిర్వచితులకి న్యాయం సెయ్యాలని మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు మన ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడుకి లేక ద్వారా పిలుపునిచ్చారు. ఈ ప్రాజెక్ట్ వల్ల మొత్తము నిర్వాచితుల కుటంబాలు 371 కుటం బాలు ముంపు గురి అగుచున్నారు. ఇప్పటివరకు 65 గ్రామాల కుటంబాలకు ఇల్లు నిర్మించారు. ఇంకా 306 గ్రామాల ప్రజలకు ఇల్లు నిర్మించాలన్నారు. గిరిజనులు, గిరిజనేతరాలు కుటంబాలు పునరావాసం కలిపించనా వివరము అధికారముగా స్టేట్మెంట్ తీసుకోవడమ ఐందని తెలిపారు. దే మండలములోని దేవిపట్నం, పూడిపల్లి గిరిజ నేతరలు గ్రామాలుకు ఇల్లు నిర్మంచకుండా ఈ గ్రామాలను ముంపునకు గురిసేసారని తెలిపారు. ఈ గ్రామాల నిర్వచితులు జగ్గంపేట నియోజక వర్గములోని గోకవరం గ్రామముల సమీపాన అద్దెలకు ఉంటూ నెలకు సుమారుగా 5000 రు నుండి 7000 రు వరకు చెల్లిస్తున్నారు అని తెలిపారు. ఐతే ఈ నిర్వచితులకు గోకవరం గ్రామసమీపన నిర్మిస్తున్న ఇల్లు పూర్తి సెయ్యాలేదు అని తెలిపారు.పైగా నిర్వచితులు కుటంబాలకు కనుగోలు చేసిన భూములు కొన్ని తగువులో ఉండడము వల్ల కొన్ని ఇల్లు పూర్తి కాకుండా ఉన్నాయని తెలిపారు. అలాగే గిరిజ నులకు భూమికి బదులు భూమి కొంతమందికి ఇవ్వడము జరిగిందని ఐతే ఈ భూములలో కొంత మందికి వ్యవసాయానికి ఉపయోగపడలే లేవన్నారు. గతంలో గంగవరం మండలము లో గిరిజనేతరుల వద్ద కొంత భూమి రెవిన్యూ అధికారులు సేక రించడని జరిగిందని ఐతే కొంత భూమి గిరిజనులకు ఇవ్వడము జరిగిందని మిగతా భూమి పంపిణీ జరగలేదన్నారు. గంగ వరం మండలం, అడ్డతీగల మండలము, రంపచోడవరం మండలము, దేవిపట్నము మండ లములలో కొండలు, అడవులు, యోగ్యము కానీ భూములు లలో చెట్టులు నరికి సుమారు 2 కొట్లు ఖర్చు పెట్టి వృదా సేసారని తెలిపారు. ఐతే గిరిజనులు ఈ యోగ్యమూ కానీ భూములు నిరా కరించారు. ఐతే గిరిజనులకు భూమికి బదులు యోగ్యం కానీ భూములు ఇవ్వలేని స్థితిలో భూమికి బయట నష్టపరిహారం ఎలా ఇస్తున్నారో ఆ రకముగానే ఇవ్వాలని గిరిజనులు కోరుతున్నారని తెలిపారు. నిర్వచితులకి ఆర్ అండ్ ఆర్ ప్యాకజి గిరిజనేతరలుకు 6.80 లక్షలు, గిరిజనులకు 6.30 లక్షలు ఇస్తున్నారని ఈ నష్టపరిహారం పెంచాల్చిన అవసరము ఉందని తెలిపారు.

2013 భూచట్ట ప్రకారాము మొదటి షెడ్యూల్‌లోని సెక్టన్ సి30(2) ప్రకారము, రెండవ షెడ్యూల్ సెక్టన్‌లలోని సెక్టన్ 31, 38, 105(3) ప్రకారము భూ యాజమానుల నష్టపరిహారం, మొదటి షెడ్యూల్‌లలో ఉదహరించబడిన మొత్తలకు అదనంగా మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. 2013 భూసేకరణ చట్టము సెక్టన 38 ప్రకారము మొదటి మరియు రెండు నంబర్ లు ప్రకారము నిర్వాచితుల లను తరలించాలి కోరారు. ముంపు నిర్వచ్చితులు కుతంబలు కాలి చేసి నాటికి 18 ఇయర్స్ ఆర్ అండ్ ఆర్ పాకజి ఇవ్వాలని కోరారు.

### శంఖవరం మండల పరిషత్తు
# ఆడిట్ ఆలస్యం ...!?



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంంఖవరం మండల ప్రజా పరిషత్తు కార్యాలయం వార్షిక ఆదాయ, వ్యయాల గణాంకాల దస్త్రాల తనిఖీ (ఆడిట్) ఎనిమిది నెలల కాలంగా ఆలస్యం అవుతూ వస్తోంది. 1 ఏప్రిల్ 2023 నుంచి 31 మార్చి 2024 ఆర్థిక సంవత్సర కాలానికి సంబంధించిన ఆడిట్టును ఇంకా నిర్వహించాల్సి ఉంది. మండల పరిషత్తు వివిధ ఖాతాల పుస్తకాల పరిశీలన (తనిఖీ) తర్వాత ఇన్వెంటరీని భౌతికంగా తనిఖీ చేయడం ద్వారా అన్ని విభాగాల దస్త్రాల లావాదేవీల పత్రాలను ప్రభుత్వ నిర్దేశించిన మార్గదర్శకాల విధాన పద్ధతిని అనుసరిస్తూ ఉన్నాయని నిర్ధారించుకోవడానికి, సంస్థ అందించిన ఆర్థిక నివేదికల ఖచ్చితత్వాన్ని నిర్ధారించ డానికి జరిగే ఈ ఆడిట్ నిర్వహణ కాస్తి అనివార్య కారణాల ఆలస్యం అవుతూ వస్తోంది. వీరి తర్వాత ఇక్కడ తాజా ఎంపీటీడీవోగా శనివారం 05.10.2024 న విధుల్లో చేరిన ఎస్.ఎస్.శర్మ జారీ చేసిన ఆదేశాలతో మేరీ శంఖవరం మండల పరిషత్తుకు వచ్చి 13, 14 తేదీల్లో వ్యయ దస్త్రాలను పూర్తి చేసారు. ఫలితంగా ఆడిట్టుకు రంగం సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆడిట్ శాఖ అధికారి సూర్యనారాయణ మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో శనివారం ఆడిట్టును ప్రారంభించారు. ఆడిట్ పూర్తి అయ్యిన నివేదికను ఇటు మండల ప్రజా పరిషత్తుకు, అటు ప్రభుత్వానికి నివేదికలను వేర్వేరుగా 45 రోజుల గడువు లోపల సమర్పిస్తామని ఆడిట్ అధికారి సూర్యనారాయణ "విశ్వం వాయిస్" విలేకరి జక్కల నాగసత్యనారాయణకు ఓ ప్రశ్నకు బదులుగా మధ్యాహ్నం వివరణ ఇచ్చారు.

### శాసనసభలో ఎమ్మెల్యే నానాజీ
## విలీన పంచాయతీలపై ప్రస్తావన అభినందనీయం

**- మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్**



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర శాసనసభలో బడ్జెట్‌పై శనివారం జరిగిన ప్రశ్నోత్తర సమయంలో కాకినాడ గ్రామీణ మండలంలోని ఆరు గ్రామ పంచాయతీలకు గత 13 సంవత్సరాలుగా ఎన్నికలు నిర్వహించని విషయాన్ని ప్రస్తావించిన ఎమ్మెల్యే పంతం నానాజీకి మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ అభినందనలు తెలిపారు. శనివారం రమణయ్య పేటలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. అప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఆయా పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకుండా ప్రత్యేక అధికారులను నియమించి వారి ద్వారా విలీనానికి అనుకూలంగా తీర్మానాలు చేసుకొని విలీనం చేస్తూ జీవో (నెంబర్ 175 తేదీ 25 -3 -2013) జారీ చేసిందన్నారు. దీనిపై కొందరు గ్రామస్తులు హైకోర్టును ఆశ్రయించగా డబ్ల్యూపీ నెంబర్ 37445 ఆఫ్ 2015) జీవోను నిలుపుదల చేస్తూ ఆదేశాలు జారీ చేసిందన్నారు. సకాలంలో ఎన్నికలు జరపకపోవడంతో ప్రతి సంవత్సరం సుమారు రూ.5 కోట్ల ఆర్థిక సంఘం నిధులు ఆయా పంచాయతీలకు జమ కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి పన్నులు మాత్రమే ఆ పంచాయతీలకు ఆదాయ వనరుగా ఉందని, దీంతో పారిశుధ్య కార్మికులకు జీతాలు కూడా చెల్లించలేని స్థితి నెలకొందని అన్నారు. గత ప్రభుత్వం పంచాయతీలకు స్టాంప్ డ్యూటీ నిధులు విడుదల చేయలేదని కానీ మన ప్రభుత్వం వచ్చిన తర్వాత నిధులు విడుదలవుతున్నాయని అన్నారు. ఈ ఆరు పంచాయతీలకు మాత్రం స్టాంపు డ్యూటీ నిధులు



విడుదల కావడం లేదని అన్నారు. అదేవిధంగా న్యాయ స్థానాలలో వ్యాజ్యం కారణంగా ఆయా పంచాయతీలకు ఎన్నికలు జరగలేదనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కావడానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నానాజీ శాసనసభలో ప్రస్తావించడం అభినందనీయమని అడబాల తెలిపారు.

### కార్తీకమాసం సందర్భంగా అంగరంగ
## వైభవంగా సీతారాముల కళ్యాణం





**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా,కూనవరం మండలం ఆర్కూరు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ మంచాలమ్మా సన్నిధి,అభయాంజనేయ స్వామివారి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణ ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది తదుపరి అన్న దానం, పల్లకిసేవ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంకు చిచ్చుడి రామారావు, నోముల శ్రీనివాస్, శ్రీరామ కృష్ణయ్య, పెరుగు నాగేశ్వరరావు, బుట్ట వెంకటేశ్వర్లు, జోడే యశోద, గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మినీ అంగన్వాడి వర్కర్లను
# మెయిన్ వర్కర్లుగా గుర్తించాలి

**- మెయిన్ వర్కర్లతో సమానంగా మినీ వర్కర్ కూడా వేతనం ఇవ్వాలి**

**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అనుబంధం సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు భాగంగా చింతూరు డివిజన్లో ఉన్న నాలుగు మండలాల మినీ అంగన్వాడీ సెంటర్లని మెయిన్ సెంట్రల్ గా మార్పు చేసి





మెయిన్ వర్కర్లతో సమానంగా వర్కర్లకి వేతనం చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో చింతూరు బస్ స్టాండ్ నుండి ఐటీడీఏ వరకు ర్యాలీ నిర్వచించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా సిఐటియు రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ ఉపాధ్యక్షులు కొమరం పెంటయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఐసిడిఎస్ పరిధిలో 6000 వరకు మినీ అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయని. మినీ అంగన్వాడి సెంటర్లో వర్కర్ పని. ఆయా పని ఒక్కరే చూసేటటువంటి పరిస్థితి ఉంది. రెండు పనులు చేస్తున్నప్పటికీ వేతనాలు మాత్రం హెల్పర్ కు ఇచ్చే వేతనం మాత్రమే ఇస్తున్నారు. గతంలో అనేక సందర్భల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన. ఎన్నికల ముందు 42 రోజులు సమ్మె కాలంలో డిమాండ్స్ పెట్టిన మినీ సెంటర్స్ ని మెయిన్ సెంటర్ గా మార్పు చేసి. మినీ వర్కర్ల సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి ఉన్నారు. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం మీద వర్కర్ల అనేక ఆశలు పెట్టుకొని ఉన్నారు. ఐసిడిఎస్ కి బడ్జెట్ ను పెంచి మెనూ చార్జీలు పెంచాలి. అంగన్వాడి సెంటర్లకు గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలి. మినీ వర్కర్లకు వేసవి సెలవులు ఇవ్వాలి. 42 రోజులు సమ్మె కాలపు మినిట్స్ కాపీని అమలు చేయాలి. అంగన్వాడి వర్కులకు గ్రాడ్యూటీ అమలు చేయాలి. ( ప్రధాన డిమాండ్స్ కూడినటువంటి వినితి పత్రాన్ని ఐటిడిఏ ఏఓ కి అందజేశారు. మినీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని వారికి మద్దతుగా మెయిన్ వర్కర్లు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చింతూరు సిఐటియు మండల కార్యదర్శి పొడియం లక్ష్మణ్. సీఐటీయూ మండల కమిటీ సభ్యులు కారం సుబ్బారావు. అంగ న్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు. ఏం.రాజేశ్వరి. నాలుగు మండలాల ప్రాజెక్టు లీడర్లు. నూకరత్నం, సున్నం రంగమ్మ. అన్నపూర్ణ. బాబు ముత్తమ్మ. కనకదుర్గ. వసంత. పార్వతి. చుక్కమ్మ, అర్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 26 కలెక్టరేట్ ధర్నాని జయప్రదం కోరుతూ కరపత్రం ఆవిష్కరణ

**రైతులు, కార్మికుల కోర్కెలు**
**కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్**

**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ 13 కేంద్ర కార్మిక సంఘాలు, 500 రైతు సంఘాలు సంయుక్తంగా జిల్లా కేంద్రాలలో నవంబరు 26 దేశవ్యాప్త ధర్నా చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా కాకినాడ కలెక్టరేట్ వద్ద పెద్ద సంఖ్యలో రైతులు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల




రాజకుమార్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి గుబ్బల ఆదినారాయణ, ఏఐసీసీటీయూ రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యన్నారాయణ, మెడిశెట్టి వెంకట రమణ, టి.రాజా తదితరులు పాల్గొన్నారు.

## మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ ఆదేశాలు ఇవ్వాలని అంగన్వాడీల ధర్నా

**- 42 రోజుల సమ్మె ఒప్పందాన్ని అమలు చేయాలని డిమాండ్**

**కాకినాడ కలక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో రాష్ట్ర పిలుపుమేరకు అంగన్వాడీ మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చుతూ ఆదేశాలకు తక్షణమే విడుదల చేయాలని, 42 రోజుల సమ్మె ఒప్పందాన్ని అమలు చేయాలని, డిమాండ్ చేస్తూ కాకినాడ కలెక్టరేట్ వద్ద అంగన్వాడీలు ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ గారికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమానికి ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, మధ్యాహ్న భోజన పథక కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి




నర్ల ఈశ్వరి, రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా కోశాధికారి మాలకా రమణ, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ మెడిశెట్టి వెంకట రమణ, కాకినాడ రూరల్ కన్వీనర్ టి.రాజా తదితరులు మాట్లాడి మద్దతు తెలియజేసారు. ధర్నాలో కోశాధికారి రమణమ్మ, జ్యోతి, ధనలక్ష్మి, చామంతి, లక్ష్మి, మేరీ సమాధానం, ఎస్తేరు రాణి, రాజేశ్వరి, భాంధవి, నాగమణి, తులసి, వీరమణి, వసుధ, జయ, నాగ సూర్యకళ తదితర అంగన్వాడీ సంఘం నాయకులు పాల్గొన్నారు.



### తొర్రిగడ్డ రివర్స్ పంపింగ్ స్కీంకు
# నిధులు తిరిగి మంజూరు చేయాలి

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజక వర్గంలో కీలకమైన తొర్రిగడ్డ రివర్స్ పంపింగ్ స్కీంకు గత ప్రభుత్వంలో నిధులు కేటాయించారు తప్ప ఒక రూపాయి కూడా ఖర్చు చేయలేదని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. దీనివల్ల ఆ స్కీంకు కేటాయించిన నిధులు రద్దయి ఆగిపోయాయన్నారు. ఈ పంపింగ్ స్కీంకు తిరిగి నిధులు కేటాయించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తగిన చొరవ తీసుకోవాలని, మిర్తి, బొబ్బిలంక, ములకలంక బ్రిడ్జ్ లకు నిధులు మంజూరు చేసి రాజానగరం అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు.



### పురుషోత్తపట్నం రైతులకు ఎత్తిపోతల పథకం
# నష్ట పరిహార నిధులు కేటాయించండి

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామంలో 2014-2019 కాలంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఎత్తిపోతల పథకం రైతులకు కొంతమందికి ఇప్పటివరకు నష్టపరిహారం అందలేదని రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బలరామ కృష్ణ అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఆయన ఈ విషయాన్ని తెలియజేస్తూ ఈ బడ్జెట్లో వారికి నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.
అలాగే జల జీవన్ మిషన్లో 215 కోట్లు తాగునీటి కోసం వాటర్ గ్రిడ్ పనులకు నిధులు కేటాయించాలని కోరారు.



### జియోన్ అంధుల ఆశ్రమంలో
# నేహా పుట్టినరోజు వేడుకలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో రాజమండ్రి పట్టణంలోని జియోన్ అంధుల వికలాంగుల అనాధాశ్రమంలో చిరంజీవి నేహా పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాళ్లపూడి మండలంలోని బాలాజీ ఎలక్ట్రికల్స్ అధినేత రావులపాటి అనిత శ్రీనివాస్ రావు కుమార్తె నేహా పుట్టినరోజు సందర్భముగా కుటుంబ సభ్యులు జియోన్ అంధుల వికలాంగుల అనాధ ఆశ్రమంలో ఉన్న 70 మంది అనాధ పిల్లలకు యాపిల్స్, బిస్కెట్స్, స్టేషనరీ సామాగ్రి, కేక్స్ అందించడం జరిగింది.
ఈ కార్యక్ర మంలో దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ప్రతినిధులు ప్రత్తిపాటి అబెడ్నెగో, గౌతమ్, బాలాజీ ఎలక్ట్రికల్స్ శ్రీనివాస్ రావు ,నేహా సిస్టర్,పాల్గొన్నారు.

### సీతానగరంలో
# 57వ గ్రంథాలయం వారోత్సవాలు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రం గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ 14వ తారీకు నుండి 20వ తారీకు వరకు గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయని, 20వ తారీఖున డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన, సామూహిక, స్వీయ, పఠనము, జాతీయ గ్రంథాలయ వారోత్సవాల బహుమతుల ప్రధానోత్సవం జరుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లికార్జున రావు, డాక్టర్ సత్యం రమేష్, ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కే సతీష్ బాబు, లైబ్రేరియన్ అరుణ్ కుమార్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### అసెంబ్లీకి రాని వైకాపా వారికి
# శాసనమండలి ఎందుకు?

**- దారా యేసురత్నం మండిపాటు**
**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**



ప్రజలచే ప్రత్యక్షంగా ఎన్ను కోబడిన వైసీపీ ఎమ్మెల్యేలు ఎందుకు అసెంబ్లీకి రావడం లేదని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి, జగ్గంపేట నియోజక వర్గం సమన్వయ కమిటీ మెంబర్. దారా యేసు రత్నం ఒక ప్రకటన లో ప్రశ్నించారు. అసెంబ్లీకి రాని వైసీపీ శాసనసభ్యులు, శాసన మండలిలో ఎందుకని ఆయన అన్నారు. శాసన మండలికి వచ్చిన ఎమ్మెల్సీలు గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడం కోసం ఏమి మాట్లాడాలో తెలియక కూటమి ప్రభుత్వంపై అనవసరమైన రాద్ధాంతం చేస్తు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వారిపై మండిపడ్డారు.
వైసిపి నాయకుల పనితీరుని ప్రజలు ఒక కంట కనిపెడుతున్నారని ,ఆయన వివరించారు. ఇలాగే కొనసాగితే రాబోయే కాలంలో వైకాపా పార్టీకి 11సీట్లు కూడా రాకుండా గల్లంత అవుతాయని ఆయన జోస్యం చెప్పారు.

### కాంగ్రెస్ పార్టీ
# అసెంబ్లీ కో-ఆర్డినేటర్ ల నియామకం

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ విశ్వేశ్వరరెడ్డి వెల్లడి**






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
తూర్పుగోదావరి జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు కో-ఆర్డినేటర్లను నియమించామ ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ టీకే విశ్వేశ్వర రెడ్డి శనివారం రాజమహేంద్రవరం మున్సిపల్ కాలనీలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించారు. గోపాలపురం నియోజకవర్గం కో.ఆర్డినేటర్ గా మార్టిన్ లూథర్, రాజానగరం ఎల్లా శ్రీనివాస్ వడయార్, నిడదవోలు కోరంకి వెంకటేశ్వరరావు,కొవ్వూరు మహ్మద్ రఫీ,రాజమండ్రి రూరల్ తాడాల కొండ రాజు,అనపర్తి సత్తి కృష్ణ చైతన్య రెడ్డిని నియమించామని,రాజమండ్రి సిటీ కో.ఆర్డినేటర్ గా తాను కొనసాగుతున్నట్లు విశ్వేశ్వర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజమండ్రి సిటీ అధ్యక్ష పదవిని త్వరలోనే నియమిస్తామని తెలిపారు. ఆ పదవిలో బాలేపల్లి మురళీధర్ ఇంకా ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం ఆయన రాష్ట్ర ఉపాధ్యక్ష పదవిని ఆశిస్తున్నారని, ఆ పదవి నియామకం ఏఐసీసీ పరిధిలో ఉందని, ఆ పదవి వచ్చే వరకూ ఆయన నగర అధ్యక్షుని గా ఉంటారని స్పష్టం చేశారు. కొత్తగా నియమితులైన కోఆర్డినేటర్లు తమ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించు కోవాలని సూచించారు. నియోజకవర్గం పరిధిలోని పట్టణాలు,మండలానికి ప్రెసిడెంట్ ను నియమించి, వారి ద్వారా కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అంతే కాక, జాతీయ కాంగ్రెస్ నాయకుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలని కోరారు . కాగా పీసీసీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి పై అసభ్యకరంగా పోస్టులు పెట్టిన వర్రా రవీంద్ర రెడ్డి, అవినాష్ రెడ్డి,అలాగే ఆయన పీఏ రాఘవరెడ్డి పై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ పోలీసు స్టేషన్ల లో ఫిర్యాదు చేసేందుకు సమిష్టిగా ఉద్యమించాలని విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు.

# అంగన్వాడి మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జి.ఓ ఇవ్వాలి



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:**
అంగన్వాడి మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం జిఓ ఇవ్వాలని కోరుతూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వ హించి అనంతరం వినతి పత్రం అందిం చారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్. మాణి క్యంబ, వై.బేబీ రాణి మాట్లాడుతూ రాష్ట్రంలో పేద గర్బి ణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగ న్వాడీ మినీ వర్కర్స్ అనేక సేవలు అందిస్తున్నారని అంగన్వాడీ సెంటర్ నిర్వహణకు వర్కర్ పని, హెల్పర్ పని మినీ సెంటర్స్ లో ఒక్కరే చేయడం వలన పనిభారం ఎక్కువగా ఉన్నదని మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని జీఓ ఉన్నా సక్రమంగా అమలు కావడం లేదు అన్నారు. అత్యవసరమైన సందర్భంలో గానీ, వేసవిలోగానీ మినీ వర్కర్లకు ఎటువంటి సెలవులు ఇవ్వడం లేదని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు అమలు చేయడం లేదన్నారు. మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మార్చాలని, ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని, 42 రోజుల పాటు జరిగిన సమ్మె సందర్భంగా మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మార్చుతామని అంగీకరించారని ప్రస్తుతం సర్వే కూడా చేశారని తక్షణం రాష్ట్ర ప్రభుత్వం మినీ సెంటర్లను వెంటనే మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జిఓ ఇవ్వా లని,



ఇతర సమస్యలు పరిష్కారం చేయా లని డిమాండ్ చేశారు.
సీఐటీయూ జిల్లా ఉపా ధ్యక్షులు ఎస్.ఎస్. మూర్తి, బి.పవన్, యువజన సంఘం జిల్లా కన్వీనర్ వి.రాం బాబు ధర్నాకు సంఘీభావం తెలిపి, ప్రభుత్వం వెంటనే అంగన్వాడీ సమ స్యలు పరిస్కారం చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న మినీ వర్కర్లు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మినీ వర్కర్ లు జి.నాగజ్యోతి, ఆర్.అరుణ కు మారి, పీ.లలిత కుమారి, ఎ.పార్వతి, సి. హెచ్. అన్నపూర్ణ, మాలతి, రామలక్ష్మి, టి.పి.లక్ష్మి, మార్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

### ఇన్నిస్ పేట కో-ఆపరేటివ్ బ్యాంక్ లో
# అర్బన్ బ్యాంక్ సహకార వారోత్సవాలు

**కష్టమర్ల సహకారంతో ఇన్నిస్ పేట బ్యాంక్ దినదిన అభివృద్ధి**
**చైర్మన్ కోళ్ళ అచ్యుత రామారావు**




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
శనివారం ఉదయం ఇన్నిస్ పేట కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సహకార వారోత్సవములు 14తేదీ నుండి 20 వరకు జరుగుతున్న నేపథ్యం లో బ్యాంకు చైర్మన్ కోళ్ళ అచ్యుత రామారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. చైర్మన్ కోళ్ల అచ్యుత రామారావు సహకార జెండా ఆవిష్కరణ చేసి బ్యాంకు కష్టమర్ల సహకారంతో ఈనాటికి 143 కోట్లు డిపాజిట్లతోనూ 97 కోట్లు అడ్వాన్స్ లతో 6.5 కోట్లు మూలధనముతో దినదిన అభివృద్ధి చెందుతుందని త్వరలోనే మరొక రెండు బ్రాంచ్ లు ఏర్పాటు చేసే ఉద్దేశం ఉందని, ఏటీఎం కూడా త్వరలోనే ప్రారంభిస్తారని తెలియజేసారు.
ఈ కార్యక్రమం నకు వైస్ చైర్మన్ గేడిపోతురాజు, డైరెక్టర్లు అదిరెడ్డి శ్రీనివాస్, కటారి కన్నా, జామి రమణమూర్తి, నారపురెడ్డి సన్యాసిరావు, పంచకట్ల శివప్రసాద్, అందానాపల్లి సత్యనారాయణ, పోడిపిరెడ్డి శివ, కురుమిల్లి శాంతి స్వరూప్, సీఈవో రమణ కుమార్ ,మేనేజర్ ఆశాలతాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

### అడ్డాల, యేపుగంటి వారి
# వివాహ వేడుకలో పాల్గొన్న బత్తుల



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:
తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో అడ్డాల మరియు యేపుగంటి వారి వివాహ వేడుకలో జనసేన పార్టీ నా సేవ కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పాల్గొని నూతన వధూవరులు సతీష్ - మాధురి లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు.
ఈ కార్యక్ర మంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీఎంపీలకు అత్యవసర వైద్యంపై అవగాహన

దేవరపల్లి,
విశ్వం వాయిస్ న్యూస్:



గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమికంగా వైద్య సేవలందించే పీఎంపీలు అత్యవసర సమయంలో చేయు ప్రాథమిక వైద్యం పై అవగాహన కల్గి ఉండాలని ప్రముఖ వైద్య నిపుణులు పిల్లాడి పరమహంస అన్నారు. శనివారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) దేవరపల్లి మండలం ఆధ్వర్యంలో వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు,నూతన కార్యవర్గ ఎన్నిక జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో రాజమండ్రి కి చెందిన గంగా ఎమర్జన్సీ హాస్పిటల్ సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ పిల్లాడ పరమహంస మాట్లాడుతూ పీఎంపీ లు అత్యవసర పరిస్థితుల్లో చేయు ప్రధమ చికిత్స గురించి తెలిపారు. గైనకాలజిస్ట్ డాక్టర్ స్పందన మాట్లాడుతూ మహిళలు ఇబ్బంది పడే గర్భకోశ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. దేవరపల్లి మండల నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పి దేవానందం ల సమక్షంలో నూతన అధ్యక్షులుగా ఆకుల నాగేశ్వరరావు, నూతన కార్యదర్శిగా దాసరి సత్య భాస్కర్, నూతన కోశాధికారిగా సీహెచ్ ప్రసాద్ రాజు,ఉపాధ్యక్షులుగా మామిడి వెంకటరావు, సహాయ కార్యదర్శిగా బాల బ్రహ్మానందరావు ,గౌరవ అధ్యక్షులుగా సీహెచ్ కమరాజులతో పాటు ఏడుగురు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనది. తొలుత ప్రపంచ పాత్రికేయ దినోత్సవం ను పురస్కరించుకుని స్థానిక పాత్రికేయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో గంగా ఎమర్జెన్సీ హాస్పిటల్ మేనేజర్ రుక్మాంగదరావు మండల సభ్యులు పాల్గొన్నారు. అనంతరం వైద్యనిపుణులను సభ్యులు ఘనంగా సత్కరించారు.

### చంటి పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో
# రోగ నిరోధకశక్తి పెంచవచ్చు

**చిన్నారుల ఎదుగుదలకు పౌష్టికాహారం అందించాలి**
**ఆర్.బి.ఎస్ కార్యక్రమాన్ని ప్రారంభించిన డాక్టర్ బొడ్డేటి అశోక్ కుమార్**





రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:
చంటి పిల్లలకు పౌష్టికాహారం అందించడం ద్వారా రోగ నిరోధక శక్తి పెంచవచ్చునని అంబేద్కర్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ అశోక్ కుమార్ పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాష్ట్ర బాలల సురక్ష ( ఆర్.బి.ఎస్ ) కార్యక్రమాన్ని ఆయన అంగన్వాడి స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించారు. అంగన్వాడి సెంటర్లలో పిల్లలకు ఎత్తు, బరువు తోపాటు హిమోగ్లోబిన్ టెస్ట్, వయసుకు తగ్గ బరువు ఉన్నారో లేదో పరిశీలించారు. చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యపరంగా లోపాలు ఉన్న బాలలకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. అంగన్వాడీ సెంటర్లలో ప్రభుత్వం మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నారో లేదో పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో హెచ్ వి ఎన్ ఎస్ ఎస్ కుమారి, ఏఎన్ఎంఎం మేరీకుమారి, ఆశా వర్కర్ ఎం.సూర్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల మరణించిన తెదేపా రాపాక ప్రెసిడెంట్ గన్నిన బ్రహ్మాజీ



### కుటుంబాన్ని పరామర్శించిన రుడా చైర్మన్ బొడ్డు,మాజీ మంత్రి జవహర్

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రాపాక గ్రామానికిచెందిన తెలుగుదేశం నాయకుడు గన్నేన బ్రహ్మాజీ ఇటీవల మరణించారని తెలుసుకుని, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి, మాజీ మంత్రివర్యులు కేఎస్ జవహర్ కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.



## కూనవరంలో జరిగిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న బత్తుల వెంకటలక్ష్మి

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:

సీతానగరం మండలం కూనవరం గ్రామంలో శ్రీ ఉమా సహిత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో జనసేన నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదములు స్వీకరించడం జరిగింది .అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.





## రెల్లి కులాలకు రాజ్యాంగ రిజర్వేషన్ ఫలాలు అందేలా

# ప్రభుత్వం చర్యలు చేపట్టాలి




- రెల్లి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- రాష్ట్ర అధ్యక్షుడు నీలాపు వెంకటేశ్వరరావు వినతి

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రెల్లి కార్పొరేషన్ ఏర్పాటు చేసి, చైర్మన్ ను వెంటనే నియమించా లని రెల్లి కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలాపు వెంకటేశ్వరరావు కోరారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో కూటమి విజయానికి తాము కృషి చేశామని చెప్పారు. ఇటీవల వివిధ కులాలకు కార్పొరేషన్లు ప్రకటించారని,కాని రెల్లి కార్పొరేషన్ లేకపోవడం తమకు బాధ కలిగించిందన్నారు.రెల్లి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేశారు.ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణలో రెల్లి కులస్తులకు ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించాలి, రెల్లి కులాలకు తరతరాలుగా సమాజంలో నిర్లక్ష్యానికి గురవుతూ అంటరాని వారిగా అసమానతలను అవమానాలను భరిస్తూ ఎదుర్కొని జీవిస్తున్న మాకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ ఫలాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నీలాపు వెంకటేశ్వర రావు కోరారు.రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి బంగారు తాతారావు మాట్లాడుతూ గవర్నర్ కోటాలో రెల్లి సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ ఇవ్వాలని, నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.విలేకర్ల సమావేశంలో రాష్ట్ర కోశాధికారి బంగారు నాగేశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు ఎర్రంశెట్టి రాజ్ కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వడ్డాది సింహాచలం,ముత్యాల సింహాచలం (పెద్దబాబు),నీలాపు సత్యనారాయణ, కారంగి వీర్రాజు, ముత్యాల దుర్గాప్రసాద్, బంగారు రాజ్ కుమార్, సంగిరెడ్డి దుర్గాప్రసాద్, రాయి అప్పన్న, పొట్నూరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వాయర్ల అభివృద్ధి పనులకు

# రూ.156.60 కోట్లు మంజూరు చేయాలి

### నియోజకవర్గంలో చెరువుల మరమ్మత్తులు, తాగునీటి అవసరాలు తీర్చాలి
### జలవనరుల శాఖ మంత్రిని కోరిన రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్:

అన్నమయ్య జిల్లాలో రైతులు, ప్రజలకు లబ్ధి చేకూరేవిధంగా పీలేరు మండిపల్లె నాగిరెడ్డి శ్రీనివాసపురం రిజర్వాయర్, అడవిపల్లె రిజర్వాయర్లో హెచ్ఎన్ఎస్ఎస్ మెయిన్ కెనాల్ బ్యాలెన్స్ పనులను పూర్తి చేసేందుకు రూ.156.60 కోట్లు మంజూరు చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం విజయవాడలోని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాయచోటి నియోజక వర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం ఈ ఆరు మండలాలలో ఉన్న చెరువుల మరమ్మత్తు పనులు, తాగునీటి సమస్య తదితర ఇరిగేషన్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రిని కోరడం జరిగిందన్నారు. మరియు హెచ్ఎన్ఎస్ఎస్ ప్రధాన కాలువ పనులు పూర్తి చేసి అడవిపల్లె రిజర్వాయిర్ కి నీళ్లు



ఇవ్వాలన్నారు.

రాబోయే రోజులలో నీటి నిల్వలు పెంపొందిస్తూ జిల్లాలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి తమ వంతు సహాయ సహకారాలు ఇవ్వాలని జల వనరుల శాఖ మంత్రిని కోరడం జరిగిందన్నారు.

## స్వర్ణాంధ్ర సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు

# నారా రామ్మూర్తినాయుడు కన్నుమూత

- రాజమహేంద్రవరంతో ప్రత్యేక అనుబంధం
- స్వరాంధ్ర స్థాపనలోనూ వ్యవస్థాపక అధ్యక్షులుగా 27 సంవత్సరాలుగా కొనసాగిన రామ్మూర్తినాయుడు





రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:

ఎ.పి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు,ప్రముఖ హీరో నారా రోహిత్ తండ్రి నారారామ్మూర్తి నాయుడు కన్నుమూశారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గుండె సంబంధిత సమస్యలతో హైదరాబాద్లోని ఏఐజీ ఆస్పత్రిలో చేరిన ఆయన చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం సమయంలో తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య ఇందిర, కుమారులు రోహిత్,గిరీష్ ఉన్నారు.ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడి మరణ వార్త తెలుసుకుని, హుటాహుటిన హైదరాబాద్కు తిరుగుప్రయాణం అయ్యారు.మరోపక్క మంత్రి నారాలోకేష్ తన కార్యక్రమాలన్నీ రద్దు చేసుకుని ఏఐజీ ఆస్పత్రికి చేరుకున్నారు.నారా,నందమూరి కుటుంబ సభ్యులు ఆస్పత్రికి చేరుకున్నారు. రామ్మూర్తినాయుడు 1994 ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిగా తొలిసారి ఎన్నికల బరిలో దిగారు.చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి,విజయం సాధించారు.1999ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు.2004లో చంద్రబాబుతో విభేదించి, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి, ఓడిపోయినప్పటికీ 31వేల ఓట్లు తెచ్చుకున్నారు. కొన్నాళ్ళు కాంగ్రెస్ కి దగ్గరయ్యారు.ఆతర్వాత రాజకీయాలకు దూరమయ్యారు. ఆరోగ్యం దెబ్బతి నడంతో ఇంటికే పరిమితమయ్యారు.ఇటీవలే ఆయన కుమారుడు, పలు సినిమాల్లో హీరోగా నటించిన నారా రోహిత్ కి పెళ్లి కుదిరి, నిశ్చితార్థం కూడా అయింది.

**రామ్మూర్తినాయుడుకి రాజమండ్రితో ప్రత్యేక అనుబంధం:**

ఇక రామ్మూర్తి నాయుడుకి రాజమండ్రితో అవినాభావ సంబంధం ఉంది.ముఖ్యంగా గుబ్బల రాంబాబు నెలకొల్పిన స్వరాంధ్ర సేవా సంస్థకు సినీ నటుడు సుమన్ గౌరవ సలహాదారుగా వ్యవహరిస్తే, రాంమూర్తి నాయుడు వ్యవస్థాపక అధ్యక్షుడిగా ఉంటూ,సంస్థ చేపట్టిన కార్యక్రమాలకు స్వయంగా పాల్గొంటూ ఆర్థిక సహాయం కూడా అందించి ప్రోత్సహించారు. ఎక్కువసార్లు స్వరాంధ్ర సేవా సంస్థ కార్యక్రమాలకు హాజరవ్వడమే కాకుండా అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, సందడి చేసేవారు.రుంకాని వెంకటేశ్వరరావు, గుబ్బల రాంబాబు పడాల రామిరెడ్డి, తదితరులతో ఈనేపథ్యంలోనే మంచి అనుబంధం కొనసాగింది. ఇక పాత్రికేయ సమావేశాల్లో కూడా ఎంతో స్నేహభావంతో మెలగడమే కాకుండా అందరితో ప్రేమపూర్వకంగా మాట్లాడేవారు. అంతే కాదు, క్రీడలకు సంబంధించి రామ్మూర్తి నాయుడికి ఎంతో ఆసక్తి ఉండేది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కబడి అసోసియేషన్ కి అధ్యక్షులుగా పనిచేశారు. రాజమండ్రిలో రెండు దశాబ్దాల క్రితం భారీ ఎత్తున రాష్ట్రస్థాయి. కబడ్డీ పోటీలు నిర్వహించి నపుడు హాజరయ్యారు.స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఏర్పాటు చేసిన తొలి సమావేశానికి నారా రామమూర్తి నాయుడు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హోదాలో హాజరయ్యారు. స్వర్ణాంధ్ర నిర్వాహకులు గుబ్బల రాంబాబు పడాల రామిరెడ్డి సుమన్ రుంకాని వెంకటేశ్వరరావు,రెడ్డి రాజు ఉప్పులూరి జానకిరామ్ షేక్ సుభాన్ బొప్పన నాగేశ్వర రావు పెండ్యాల రామకృష్ణ పలువురు నగర ప్రముఖులు అలాగే పాత్రికేయ మిత్రులతో కూడా రామ్మూర్తి ఎంతో స్నేహపూర్వకంగా మాట్లాడడంతో పాటు పలకరించేవారు. రామ్మూర్తి నాయుడు మరణం పట్ల గుబ్బల రాంబాబు పడాల రామిరెడ్డి బొప్పన నాగేశ్వరరావు తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.చంద్రబాబు నాయుడు రామ్మూర్తి నాయుడుల మాతృమూర్తి అమ్మనమ్మ మరణించినప్పుడు స్వర్ణాంధ్ర రాంబాబు సుభాన్ ఉప్పులూరి జానకిరామయ్య వెంకటేశ్వరరావు పడాల రామిరెడ్డి లు స్వయంగా ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. తదుపరి అమ్మనమ్మ అస్థికలను గోదావరిలో కలిపే కార్యక్రమం ఏర్పా టులను దగ్గరుండి పర్యవేక్షించారు.ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, ఆయన కుటుం బానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు స్వర్ణాంధ్ర సేవా సంస్థ ప్రాంగణంలో రామ్మూర్తి నాయుడు సంతాప సభ జరపను న్నట్లు స్వర్ణాంధ్ర నిర్వాహకులు గుబ్బల రాంబాబు తెలిపారు ఈ మేరకు సభ్యులందరూ విధిగా పాల్గొని రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి నివాళులర్పించా లని కోరారు.

## నారా రామ్మూర్తి నాయుడు సేవలు చిరస్మరణీయం

### రామ్మూర్తి మృతికి ఎంపి కేశినేని శివనాథ్ సంతాపం



విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్:

ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు మృతి పట్ల ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తీవ్ర దిగ్భ్రాంత్రి వ్యక్తం చేశారు. 1994 నుంచి 1999 వరకు చంద్రగిరి ఎమ్మెల్యే గా రామ్మూర్తి నాయుడు ప్రజలకు చేసిన సేవలు ఎనలేనివి. పార్టీకి అందించిన సేవలు వెలకట్టలేనివి, చిరస్మరణీయం. ఆయన మరణం నారా కుటుంబానికి తీరని లోటు అని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. నారా రామ్మూర్తి నాయుడు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని కోరుకుంటూ శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు ఎంపి కేశినేని శివనాథ్ తన ప్రగాఢ సానుభూతి తెలియజేయటంతోపాటు ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. అలాగే సోదర వియోగంతో చింతిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడుకి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## లగచర్ల దాడి ఘటనలో


# కొనసాగుతున్న అరెస్ట్ల పర్వం



వికారాబాద్, విశ్వం వాయిస్ న్యూస్:

లగచర్ల దాడి ఘటనలో అరెస్ట్ల పర్వం కొనసాగుతోంది. ఇప్పటికే ఈ కేసులో అనేక మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు తాజాగా మరికొందరిని కూడా అరెస్ట్ చేశారు.. ఆరుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. వారిని కొడంగల్ పోలీస్స్టేష్ నుంచి పరిగి పోలీస్స్టేషన్కు తీసుకొచ్చారు. వీరందరినీ సాయంత్రం వరకు రిమాండ్ చేసే అవకాశం ఉంది. అలాగే ఈ కేసులో మరికొందరి కోసం కూడా పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.. కాగా.. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని దుద్యాల మండలం, లగచర్ల గ్రామంలో ఫార్మా ఇండస్ట్రియల్ కారిడార్ (క్లస్టర్) ఏర్పాటుకు భూసేకరణలో భాగంగా ఈనెల 11న ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రతీక్జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూరు సబ్-కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, కడా ప్రత్యేకాధికారి వెంకట్రెడ్డి, తహసీల్దార్ విజయకుమార్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డిపై రైతులు, గ్రామస్థులు రాళ్లు, కర్రలతో దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సీరియస్ తీసుకున్న పోలీసులు.. దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఫోటోలు, వీడియోల ఆధారంగా నిందితులను గుర్తించిన పోలీసులు.. లగచర్ల దాడిలో పోలీసులు మొత్తం 47 మంది నిందితులను గుర్తించగా.. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్రెడ్డి, మరో 21 మందిని రిమాండ్ చేశారు. దాడిలో కీలకంగా వ్యవహరించిన సురేశ్రాజ్, దేవదాస్, గోపాల్నాయక్, విజయ్, విఠల్ పరారీలో ఉన్నారు. వీరిని అరెస్టు చేసేందుకు నాలుగు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి. అరెస్ట్ల నేపథ్యంలో ఆ మూడు గ్రామాల్లో నిశబ్ధ వాతావరణం చోటు చేసుకుంది. ఈ దాడిలో సురేష్ ప్రధాన సూత్రధారిగా పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం పరారీలో ఉన్న అతడి కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. సురేశ్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్నాడని, దాడికి ముందు.. ఆ తర్వాత కూడా అతడి ఫోన్ నుంచి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్రెడ్డితో 42 సార్లు మాట్లాడినట్లు కాల్డేటా రికార్డ్ (సీడీఆర్) ద్వారా గుర్తించారు. సురేశ్ తనకు ఫోన్ చేసిన విషయం వాస్తవమేనని, భూసేకరణకు వచ్చిన అధి కారులతో శాంతంగా మాట్లాడాలని సూచించినట్లు నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కేసుకు సంబంధించి పట్నం నరేందర్ రెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే..

## నాగా కుటుంబాన్ని పరామర్శించిన పెందుర్తి



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:

మండలంలోని జంబుపట్నం గ్రామానికి చెందిన నాగా దుర్గా మహాలక్ష్మి ఇటీవల ప్రమాదవశాస్తు మరణించింది. శనివారం రాజానగరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ తనయుడు పెందుర్తి అభిరామ్ మహాలక్ష్మి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నాగా రమేష్, మృతురాలి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### భాకరాపేట అడవుల్లో

## 10 ఎర్రచందనం దుంగలు స్వాధీనం - ఒకరు అరెస్టు




చంద్రగిరి మండలం భాకరాపేట సమీపంలోని అడవుల్లో 10 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఒకరిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గనిర్దేశం లో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ విష్ణువర్ధన్ కుమార్ టీమ్ స్థానిక అటవీ అధికారులతో కలసి శ్రీవారి మెట్టు నుంచి కూంబింగ్ చేపట్టగా చంద్రగిరి మండలం చీకటీగల కోన వద్ద శనివారం ఉదయం కొంతమంది ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తూ కనిపించారు. వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా దుంగలు పడేసి వారు పారిపోయారు. అయితే ఒకరిని పట్టుకోగలిగారు. అతనిని తమిళనాడులోని తిరువన్నామలై జిల్లాకు చెందిన వాడిగా గుర్తించారు. అతనిని అరెస్టు చేసి, 10 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసిన ఎస్ఐ సీహెచ్ రఫీ దర్యాప్తు చేస్తున్నారు.



# ఊహించని ట్రాక్‌లో రకుల్

రకుల్ ప్రీత్ సింగ్ మళ్ళీ గ్లామర్ డోస్ పెంచేసింది. బాలీవుడ్‌కు వెళ్లిన తరువాత ఊహించని ట్రాక్‌లో వెళుతున్న అమ్మడు సోషల్ మీడియాలో కూడా గ్లామరస్ బ్యూటీలకు గట్టి పోటీని ఇస్తోంది. ఈ లుక్స్‌లో ఆమె అందం మరింత పెరిగి, సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున క్రేజ్ పొందింది. "మసాలా" మ్యాగజైన్ కవర్ పేజ్‌లో ఆమె ఈ లుక్‌తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇక నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తూ పొగడ్తలతో కామెంట్ బాక్స్‌ను నింపేస్తున్నారు. రకుల్ ప్రీత్ తన సినీ ప్రస్థానాన్ని టాలీవుడ్‌లో "కెరటం" సినిమాతో స్టార్ట్ చేసింది. అయితే, "వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్" సినిమాతో తొలి సక్సెస్‌ను అందుకుని, తెలుగు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. తక్కువ సమయంలోనే ఎన్టీఆర్, అల్లు అర్జున్, రామ్‌చరణ్, మహేష్ బాబు వంటి స్టార్ హీరోలతో జోడీ కట్టే ఛాన్స్‌ను అందుకుంది. ఆ తర్వాత తమిళ పరిశ్రమలో అడుగుపెట్టి అక్కడ కూడా మంచి గుర్తింపు పొందిన అమ్మడు, ఆ తర్వాత బాలీవుడ్‌లో కూడా అడుగుపెట్టింది. అక్కడ ఆమె నటనను నిరూపించుకుంటూ వరుసగా అవకాశాలు అందికుంది. "దే దే ప్యార్ దే," "మేడే" వంటి సినిమాల్లో ముఖ్య పాత్రలు పోషించింది. అయితే ఇటీవల వచ్చిన "ఇండియన్ 2" డిజాస్టర్ అవ్వడంతో మళ్ళీ ఫామ్ కోల్పోయినట్లయ్యింది. ఇన్‌స్టాగ్రామ్‌లో 23.7 మిలియన్ ఫాలోవర్స్‌తో రకుల్ ప్రీత్ మంచి క్రేజ్ అందుకుంటోంది. తన గ్లామర్ ఫోటోషూట్స్ తో పాటు, జీవితంలోని ప్రత్యేక క్షణాలను అభిమానులతో పంచుకుంటూ, నిత్యం హాట్ టాపిక్‌గా నిలుస్తున్నారు. ఫిట్నెస్ వీడియోలతో పాటు గ్లామరస్ పిక్స్ షేర్ చేస్తూ ఆమె యువతరాన్ని ఆకట్టుకుంటోంది. ఇక రకుల్ ప్రీత్ జాకీ భగ్నానీతో పెళ్లి తర్వాత కూడా తన కెరీర్‌పై సమర్పణతో ముందుకు సాగుతోంది. కొత్త ప్రాజెక్ట్స్‌లో నటిస్తూ తన ప్రత్యేకతను చుపిస్తోంది.

# 'అఖండ 2' ఏమాత్రం ఆలస్యం లేదు..!




నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం 'డాకు మహారాజ్' సినిమాతో బిజీగా ఉన్నాడు. బాబీ దర్శకత్వంలో రూపొందుతున్న ఆ సినిమా షూటింగ్ కార్యక్రమాలు ఈనెల చివరి వరకు పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయి. 2025 జనవరిలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు రెడీ చేస్తున్నారు. సంక్రాంతికి సినిమా వస్తే కచ్చితంగా మంచి స్పందన దక్కే అవకాశాలు ఉన్నాయి. తాజాగా టైటిల్‌తో పాటు టీజర్‌ను రిలీజ్ చేయడంతో ఒక్కసారిగా సినిమాపై అంచనాలు పెరిగిపోయాయి. ముఖ్యంగా సోషల్ మీడియాలో టైటిల్ గురించి ఆసక్తికర ప్రచారం జరుగుతోంది. డాకు మహారాజ్ తర్వాత బాలకృష్ణ చేయబోతున్న సినిమా అఖండ 2 అనే విషయం తెల్సిందే. బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందబోతున్న ఈ సినిమాకు తమన్ సంగీతాన్ని అందిస్తున్నాడు. భారీ ఎత్తున అంచనాలున్న ఈ సినిమా షూటింగ్‌ను అతి త్వరలోనే ప్రారంభించబోతున్నారు. ఇప్పటికే తమన్ తన వాయింపు మొదలు పెట్టారట. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తమన్ మాట్లాడుతూ అఖండ 2 కోసం వర్క్ ప్రారంభం అయిందని చెప్పుకొచ్చాడు. ఇప్పటికే ఒక సాంగ్‌ను సైతం రికార్డ్ చేసినట్లుగా తమన్ ప్రకటించాడు. బాలకృష్ణ, బోయపాటి కాంబోలో వచ్చిన సినిమాలు అన్నీ మంచి విజయాలను సొంతం చేసుకున్నాయి. ముఖ్యంగా అఖండ 2 సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అఖండ 2 సినిమా ఆలస్యం అయ్యే అవకాశాలు ఉందని, 2025లో సినిమా షూటింగ్ ప్రారంభం అయ్యి మెల్లగా పూర్తి చేసి 2026 కి విడుదల చేసే విధంగా దర్శకుడు బోయపాటి ప్లాన్ చేస్తున్నాడు అంటూ గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. కానీ తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం సినిమా ఈ ఏడాదిలోనే ప్రారంభం కాబోతుంది. విడుదలకు ఎక్కువ సమయం తీసుకోకుండా జాగ్రత్త పడుతున్నారు. 2025 దసరా వరకు బోయపాటి శ్రీను అఖండ 2 సినిమాను విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నారట. ఈ మధ్య కాలంలో బాలకృష్ణ ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన కారణంగా సినిమాలకు ఎక్కువ సమయం కేటాయించలేకపోయారు.

## 'డ్రింకర్ సాయి' టీజర్ విడుదల




ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న తాజా చిత్రం "డ్రింకర్ సాయి". 'బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్' అనేది దీనికి ట్యాగ్ లైన్. కిరణ్ తిరుమలశెట్టి దర్శకత్వంలో ఈ మూవీ తెరకెక్కుతోంది. అయితే మేకర్స్ తాజాగా ధర్మ ఇంటెన్స్ లవ్ స్టోరీని ఆవిష్కరించే మూవీ టీజర్‌ను రిలీజ్ చేసారు. ధర్మ – ఐశ్వర్య శర్మ లవ్ స్టోరీ, వాళ్ళిద్దరి మధ్య ఫైట్స్, రొమాంటిక్ సీన్స్, కొన్ని బూతులతో "డ్రింకర్ సాయి" టీజర్‌ను కట్ చేసారు. ఇందులో హీరో హీరోయిన్ల క్యారక్టరైజేషన్, క్రేజీ లవ్ స్టోరీ యూత్‌ను ఆకట్టుకుంటాయి.

## అందుకే.. అలా సెలబ్రేషన్స్ చేశాను: తిలక్ వర్మ



జొహానెస్‌బర్గ్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన ఆఖరి టీ20లో భారత్ ఘన విజయం సాధించింది. 135 పరుగుల తేడాతో నెగ్గి నాలుగు టీ20ల సిరీస్‌ను 3-1తో కైవసం చేసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో వికెట్ నష్టానికి 283 పరుగుల భారీ స్కోరు చేసింది. తిలక్ వర్మ (120 నాటౌట్‌బీ 47 బంతుల్లో, 9 ఫోర్లు, 10 సిక్సర్లు), సంజు శాంసన్ (109 నాటౌట్‌బీ 56 బంతుల్లో, 6 ఫోర్లు, 9 సిక్సర్లు) అజేయ శతకాలతో విధ్వంసం సృష్టించారు. అభిషేక్ శర్మ (36: 18 బంతుల్లో, 2 ఫోర్లు, 4 సిక్సర్లు) పరుగులు చేశాడు. సిపామ్లా (1/58) ఒక్క వికెట్ తీశాడు. అనంతరం కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 18.2 ఓవర్లలో 148 పరుగులకే కుప్పకూలింది. హెన్రిచ్ క్లాసెన్ (43బీ 29 బంతుల్లో, 3 ఫోర్లు, 2 సిక్సర్లు), డేవిడ్ మిల్లర్ (36బీ 27 బంతుల్లో, 2 ఫోర్లు, 3 సిక్సర్లు) టాప్ స్కోరర్లు. భారత బౌలర్లలో అర్షదీప్ సింగ్ (3/20) మూడు వికెట్లు, వరుణ్ చక్రవర్తి (2/42), అక్షర్ పటేల్ (2/6) చెరో రెండు వికెట్లు, హార్దిక్, రమన్‌దీప్, రవి బిష్ణోయ్ తలో వికెట్ తీశారు.తెలుగు కుర్రాడు తిలక్ వర్మకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు దక్కింది. అయితే వరుస సెంచరీలతో చెలరేగుతున్న తిలక్ శతక సంబరాలు భిన్నంగా ఉన్నాయి. సాధారణంగా ప్రతి ప్లేయర్ సెంచరీ తర్వాత హెల్మెట్, బ్యాటుతో అభిమానులకు అభివాదం చేస్తుంటాడు. మరికొందరు ఆటగాళ్లు ఆవేశంగా, ప్రత్యేకమైన మార్క్‌లతో సెలబ్రేషన్స్ చేస్తుంటారు. కానీ తిలక్ వర్మ ఆవేశంగా సంబరాల అనంతరం, ఒక చేతిని తన చెవి వద్ద, మరో చేతిని ఆకాశం వైపు చూస్తూ సెలబ్రేషన్స్ చేశాడు. అలా ఎందుకు చేశాడో మ్యాచ్ అనంతరం తిలక్ వివరించాడు. "గతేడాది ఇదే మైదానంలో తొలి బంతికే డకౌటయ్యాను. ఇక ఈ ఇన్నింగ్స్ జట్టుకు, సిరీస్ సాధించడానికి ఎంతో కీలకంగా మారింది. గత మ్యాచ్‌లో తగ్గట్లుగానే నా బేసిక్స్‌ను కొనసాగిస్తూ ప్రశాంతంగా బ్యాటింగ్ చేశాను. అయితే దక్షిణాఫ్రికాలోని సవాలైన పరిస్థితుల్లో వరుసగా రెండు సెంచరీలను ఊహించలేదు. ఈ ఫీలింగ్‌ను మాటల్లో చెప్పలేకపోతున్నాను. దేవునికి, కెప్టెన్ సూర్యకు కృతజ్ఞతలు చెప్పాలి.

# రోహిత్, గిల్ ఔట్.. అతనికి పిలుపు- తొలి టెస్టుకు జట్టు ఇదే !



సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయాన్ని చవిచూసిన భారత్ మరో టెస్టు సిరీస్ సమరానికి సిద్ధమవుతోంది. నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ ఆడనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (2024-25)లో టీమిండియాకు ఇదే చివరి సిరీస్. ముచ్చటగా మూడోసారి డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే రోహిత్ సేనకు ఈ సిరీస్ అత్యంత కీలకం. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కనీసం 4-0తో విజయం సాధిస్తే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా భారత్ ఫైనల్‌కు చేరుకోగలదు. మరోవైపు ఆస్ట్రేలియాకు ఈ సిరీస్ ఎంతో కీలకం కానుంది. శ్రీలంక సిరీస్‌తో కలిపి ఆడాల్సిన ఏడు మ్యాచ్‌ల్లో అయిదు విజయాలు సాధించాల్సి ఉంది. అయితే సిరీస్ ప్రారంభంకాక ముందే టీమిండియాకు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. రెండో సారి తండ్రి అయిన కెప్టెన్ రోహిత్ శర్మ పెర్త్ వేదికగా జరిగే టెస్టుకు దూరం కానున్నాడు. మరికొన్ని రోజులు కుటుంబంతో గడపాలనుకుంటున్నాడు.అయితే రోహిత్‌తో పాటు శుభ్‌మన్ గిల్ కూడా పెర్త్ టెస్టుకు అందుబాటులో ఉండట్లేదని తెలుస్తోంది. మ్యాచ్ సిమ్యులేషన్‌లో స్లిప్‌లో ఫీల్డింగ్ చేస్తుండగా గిల్ బొటనవేలుకు గాయమైంది. స్కానింగ్‌లో ఫ్రాక్చర్ అయినట్లుగా తెలిసిందని సమాచారం. టాప్ ఆర్డర్‌లో రోహిత్, గిల్ లేకపోవడం టీమిండియాకు కోలుకోలేని ఎదురుదెబ్బే. బ్యాకప్ ఓపెనర్ అభిమన్యు ఈశ్వరన్ కంగారూల గడ్డపై తేలిపోవడం భారత జట్టును మరింత కలవరపెడుతోంది. ఈ నేపథ్యంలో మరో బ్యాటర్‌ను తొలి టెస్టుకు ఎంపికచేయాలని బీసీసీఐ భావిస్తోంది. దేవదత్ పడిక్కల్, రుతురాజ్ గైక్వాడ్‌లలో ఒకరిని జట్టులోకి తీసుకోవాలని చూస్తోంది. భారత్-ఏ జట్టు తరఫున పడిక్కల్ ఫర్వాలేదనిపించాడు. అంతేగాక మ్యాచ్ సిమ్యులేషన్‌లో జస్‌ప్రీత్ బుమ్రాను సైతం పడిక్కల్ సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. మరోవైపు రుతురాజ్ గైక్వాడ్ మ్యాచ్ సిమ్యులేషనల్‌లో మెరుగైన ప్రదర్శన చేశాడు. అశ్విన్ బౌలింగ్‌లో రెండు సిక్సర్లతో సహా నాలుగు సిక్సర్లు బాదాడు.

**ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ షెడ్యూల్**

నవంబర్ 22-26: తొలి టెస్టు- పెర్త్ (ఉదయం 7.30)

డిసెంబర్ 06-10: రెండో టెస్టు (డే/నైట్)- అడిలైడ్ (ఉదయం 9.30)

డిసెంబర్ 14-18: మూడో టెస్టు- బ్రిస్బేన్ (ఉదయం 5.50)

డిసెంబర్ 26-31: నాలుగో టెస్టు- మెల్‌బోర్న్ (ఉదయం 5 గంటలకు)

జనవరి 03-08: అయిదో టెస్టు- సిడ్నీ (ఉదయం 5 గంటలకు)భారత జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, అభిమన్యు ఈశ్వరన్, విరాట్ కోహ్లి, సర్ఫరాజ్ ఖాన్, వాషింగ్టన్ సుందర్, నితీశ్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, హర్షిత్ రాణా, ఆకాశ్ దీప్.

# అతనే.. భారత జట్టులో కోహ్లికి వారసుడు: సూర్యకుమార్

టీ20 వరల్డ్ కప్ -2024 ముగిసిన అనంతరం టీమిండియా టాప్ ఆర్డర్‌లో రెండు స్థానాలు ఖాళీలయ్యాయి. దిగ్గజ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడంతో దాదాపు దశాబ్దం తర్వాత ఓపెనర్, మూడో స్థానం ఖాళీ అయ్యాయి. అయితే రోహిత్ స్థానాన్ని భర్తీ చేయడానికి యువ ఓపెనర్లు ఎంతో మంది వచ్చారు. హిట్ మ్యాన్ అడుగుజాడల్లోనే రికార్డుల వేట కొనసాగిస్తామని భరోసా ఇచ్చారు. కానీ వన్‌డౌన్‌లో వచ్చే విరాట్ కోహ్లి స్థానానికి మాత్రం సరైన ప్రత్యామ్నాయ ప్లేయర్ దొరకలేదు. టీ20 వరల్డ్ కప్ అనంతరం కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మూడో స్థానంలో వచ్చాడు. రెండు అర్ధశతకాలు సాధించినప్పటికీ నిలకడగా పరుగులు సాధించలేక పోయాడు. వన్‌డౌన్‌లో సంజు శాంసన్‌ను కూడా ట్రై చేశారు. కానీ ఏది వర్కౌట్ కాలేదు.అయితే దక్షిణాఫ్రికా పర్యటనలో తెలుగు కుర్రాడు తిలక్ వర్మ మూడో స్థానంలో వచ్చి వరుసగా రెండు శతకాలతో కదంతొక్కాడు. టీ20ల్లో కోహ్లికి సరైన వారసుడు అనిపించుకున్నాడు. అంతేగాక ఓ ద్వైపాక్షిక సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత ప్లేయర్‌గా ఉన్న కోహ్లి రికార్డును తిలక్ బ్రేక్ చేశాడు. కాగా, తిలక్‌కు సూర్య తానంతట తానే మూడో స్థానంలో అవకాశం ఇవ్వలేదు. తిలక్ వర్మ అడగ్గా.. సూర్య అంగీకరించి మద్దతు ఇచ్చాడు. కెప్టెన్ నమ్మకాన్ని తిలక్ నిజం చేశాడు. ఈ క్రమంలో సూర్య.. కోహ్లికి వారసుడు 22 ఏళ్ల తిలక్ అని ప్రకటించాడు. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి భారత్‌కు ఎన్నో అద్భుత విజయాలు విరాట్ కోహ్లి అందించాడని,



అయితే ఇప్పుడు ఆ స్థానంలో ఓ యువ ప్లేయర్ రావడానికి సరైన సమయమని భావిస్తున్నాని సూర్య పేర్కొన్నాడు. తిలక్ వర్మ సరైనోడు అని తెలిపాడు. ప్రస్తుతానికి మాత్రమే కాదని, భవిష్యత్‌లో కూడా తిలక్ ఈ బాధ్యతలను గొప్పగా నిర్వరిస్తానని భావిస్తున్నట్లు అన్నాడు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No3-168, Pedda Brahmangarveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph: 09246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com